ANDHRA BHOOMI Phone: Editorial — 7400
SECUNDERABAD ANDHRA PRADESH Office — 7224

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఉదయం * *

Regd. H. 309

అంధ్రభూమి చందా రేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	40-00	44 00	50-00
అర్ధ సంవత్సరానికి	20-00	22-50	26-00
మూడు నెలలకు	10-00	11-50	13-25
ఒక నెలకు	3-30	—	—

వివరాలకు
సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

శీతాకాలానికై
స్వెట్టర్లు, మఫ్లర్లు, బ్లాంకెట్లు
ప్రత్యేకతా స్టాకు వచ్చింది
పిల్లలకై అన్నిరకాల ఉన్ని అల్లికదుస్తులు కూడా లభిస్తాయి.
Ashok DRESSES
సుల్తాన్ బజార్, హైదరాబాద్, ఫోన్: 48071

సంపుటి 7 : సంచిక 119 ★ సికిందరాబాద్ 31-1-1967 మంగళవారం ★ 4 పేజీలు : 10 పైసలు

ప్రభుదత్త బ్రహ్మచారి నిరాహారదీక్ష విరమణ

శంకరాచార్యను కూడా ఒప్పించడానికి మహాభియానసమితి నాయకుల యత్నం

కోర్కెను ప్రభుత్వం అంగీకరిస్తే నేడే దీక్షా విరమణ

పూరీ పీఠాధిపతి ప్రకటన

పూరీ, జనవరి 30 (పి.టి.ఐ)

గోవధపై సంపూర్ణ నిషేధాన్ని అమలుపరచాలన్న తన కోర్కెపై ప్రభుత్వ నిర్ణయంకోసం ఎదురుచూస్తున్నానని పూరీగోవర్ధన పీఠాధిపతి జగద్గురు శంకరాచార్యులవారు నేడు విలేకరులతో అన్నారు.

"ప్రభుత్వం నా కోర్కెను అంగీకరించిట్టయితే రేపు దీక్ష విరమిస్తాను లేదా మొండితనాన్ని ప్రదర్శించినట్లయితే మరింత కఠినచర్యలు గైకొనే విషయం ఆలోచిస్తాను." అని స్వామి అన్నారు.

సంత్ ప్రభుదత్త బ్రహ్మచారి చేటి నుండి దీక్షవిరమించడానికి తాను అనుమతి ఇచ్చామని శ్రీ శంకరాచార్య చెప్పారు.

రెండు రోజుల తర్వాత నేడు 72 వ రోజున శ్రీ శంకరాచార్య వైద్యులను పరీక్ష చేయనిచ్చారు.

ఆయనకు ఒళ్లంతా, ప్రత్యేకించి రొమ్ములో నొప్పిగా ఉన్నది. రాత్రిళ్లు నిద్రపట్టడంలేదు.

బృందావన్, జనవరి 30

గోవధను సంపూర్ణంగా నిషేధించాలని కోరుతూ 72 రోజులుగా ఇక్కడ నిరాహార దీక్ష సాగిస్తున్న సంత్ ప్రభుదత్త బ్రహ్మచారి నేడు మధ్యాహ్నం దీక్ష విరమించారు.

ఈ సమస్యపై ప్రభుత్వం నియమించదలచిన ఉన్నతాధికార కమిటీ పరిశీలనాంశాలపై వివరణలు పొందిన తర్వాత నిరాహార దీక్షలు విరమించాలని సర్వదేశీయ గోరక్షా మహాభియాన సమితి నిర్ణయించినది. ఆ నిర్ణయాన్ననుసరించి శ్రీ బ్రహ్మచారి నేడు దీక్ష విరమించారు. కాని పూరీ గోవర్ధన పీఠాధిపతి జగద్గురు శంకరాచార్య మాత్రం దీక్ష విరమించడానికి నిరాకరించారు.

తాము దీక్ష విరమించే ముందు బ్రహ్మచారి పూరీ పీఠాధిపతికి తెలియచేశారు బ్రహ్మచారి దీక్ష విరమణను పూరీ పీఠాధిపతి ఆమోదించారుకూడా. దీక్ష విరమించే ముందు బ్రహ్మచారి గోపూజ చేశారు. అ తర్వాత తొలిర్మతం పీఠాధిపతి జగద్గురు శంకరాచార్య ఇచ్చిన ప్రసాదాన్ని స్వీకరించి బ్రహ్మచారి దీక్ష విరమించారు.

ప్రభుదత్త బ్రహ్మచారి దీక్షావిరమణను పురస్కరించుకుని ఆయన నివాసమైన సంకీర్తన భవన్ ఆశ్రమానికి తరలారు.

దీక్షవిరమణపై వివరణ

దీక్షవిరమించడానికి కారణాలను వివరిస్తూ ప్రభుదత్త బ్రహ్మచారి కొద్ది సేపు మాట్లాడారు. ఆవుదూటలు, ఎద్దులను కూడా విధించరాదన్నది తన ఉద్యమమనీ, గోసంతతి నిరోధ సమస్యను రాష్ట్రాల చితానికి వదలివేయకుండా కేంద్రమే శాసనం చేయాలని శ్రీ బ్రహ్మచారి అన్నారు. భగవత్కృపవల్ల తానింకా జీవించగలుగుతున్నానని తన దీక్షల జ్ఞాలు కొంతవరకు నెరవేరినవనీ ఆయన అన్నారు.

గోసంతతి నిషేధ సమస్యపై ఒక వేళ మహాభియానసమితి సత్యాగ్రహం ప్రారంభిస్తే తాను పాల్గొనగలనని కూడా ఆయన ప్రకటించారు.

ప్రభుదత్త బ్రహ్మచారి నిరాహార దీక్ష విరమణ సందర్భాన్ని ఆశ్రమవాసులు పండుగవలె జరుపుకున్నారు. ఆశ్రమంలో ఎక్కడ చూసినా పూలమాలలు గుట్టలుగుట్టలుగాపడున్నాయి ఆ వరణ అంతటా తోరణాలుకట్టారు వందలాది మందికి అన్నదానం జరిగింది.

పండరీపురం (మహారాష్ట్ర) నుండి వచ్చిన రెండువందల మంది భక్తిగీతాలు పాడారు.

శంకరాచార్యకు లేఖ

గోరక్షా మహాభియాన సమితి అధిష్ఠానవర్గం జనవరి 26 న శతీవ ఆమోదించిన తీర్మానాన్ని అనుసరించి నిరాహార దీక్షను విరమించాలని కోరుతూ పూరీ గోవర్ధనమఠం జగద్గురు శంకరాచార్యకు అధిష్ఠానవర్గం నాయకులు ఒక లేఖ వ్రాశారు

ఈ లేఖను సమితి కార్యదర్శి శ్రీ సీతారామ్ ఖేమ్‌కా స్వయంగా విమానంలో పూరీకి తీసుకొని వెళుతున్నారు. నిరాహారదీక్ష లక్ష్యం "అత్యధికభాగం నెరవేరింది"అని ఈ లేఖ పేర్కొన్నది. ఈ దీక్షవల్ల దేశవ్యాపంగా జాగృతి కలిగిందనీ, గోవధను సంపూర్ణంగా నిషేధింపజేయడానికై ప్రజలు కృతనిశ్చయులై యున్నారనీ ఈ లేఖ వివరించింది.

కాంగ్రెస్‌ను ఓడిస్తామని ప్రగల్భాలు పలికిన వామపక్షాల పరాజయ భీతి

కలకత్తా, జనవరి 30 (యు.ఎన్.ఐ)

ఇప్పటివరకు కాంగ్రెసుకు పదవీచ్యుతి కలిగిస్తామని గంభీరంగా ప్రసంగాలుచేస్తూ వచ్చిన ప్రతిపక్షాలలో తామే ఓడిపోతామనే భయం అప్పుడే ప్రవేశించిందని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ కలకత్తా మైదానంలో ఏర్పాటుచేసిన పెద్ద బహిరంగ సభలో ఉపన్యసిస్తూ, ప్రజలు హర్షధ్వానాలు చేస్తూండగా చెప్పారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్నికల పర్యటన కార్యక్రమంలో అగర్తలా నుండి నిన్నటి మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు.

శ్రీ కామరాజ్ ఉపన్యాసం కొనసాగిస్తూ ఇంకా ఇలా అన్నారు:

సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలమనే ఆశ ప్రతిపక్షాలకులేదు. అందువల్లనే ఇప్పుడు వారు, కాంగ్రెసు చాలాకాలం నుండి ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్నందువల్ల కాంగ్రెసును ఓడించాలని చెప్పుతున్నారు.

దేశాభివృద్ధికి తోడ్పడగల ఎలాంటి నిర్మాణ కార్యక్రమాలతో తాము సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయదలచింది ప్రతిపక్షాలు చెప్పలేక పోతున్నవని శ్రీ కామరాజ్ అన్నారు,

కాంగ్రెసు అధ్యక్షుడు చేసిన 40 నిమిషాల ఉపన్యాసంలోను విశేషభాగం ప్రతిపక్షాలను విమర్శించడంతోనే సరిపోయింది. కాంగ్రెసును ఓడించాలనే విధ్వంసక లక్ష్యంతో ప్రతిపక్షాలు తమలో తాము పోట్లాడుకుంటున్నవిగాని సుస్థిర ప్రభుత్వాన్ని నెలకొల్పడానికి మాత్రంకాదని శ్రీ కామరాజ్ చెప్పారు. ఈ ప్రతిపక్షాలకు పరస్పర వైరుధ్యంగల లక్ష్య ఆదర్శాలు, సిద్ధాంతాలు వుండడంవల్ల సుస్థిర ప్రభుత్వస్థాపన అనే ఏకాశయసిద్ధికై కలసికట్టుగా పనిచేయడానికి ప్రతిపక్షాలలో పొత్తుకలదని ఆయన వివరించారు.

పశ్చిమ బెంగాల్‌లో మాత్రమేగాక అన్ని రాష్ట్రాలలోను, కేంద్రంలోను కాంగ్రెసు పార్టీ మాత్రమే తిరిగి పదవీ నిర్వహణ చేస్తుందని శ్రీ కామరాజ్ చెప్పినప్పుడు ప్రజలు సుదీర్ఘ హర్షనాదాలు చేశారు.

స్వాతంత్ర్యాన్ని సముపార్జించే బాధ్యతను కాంగ్రెస్ ఎలా స్వీకరించిందో కాయకష్టంవల్ల లభించే ఫలితాన్ని ప్రజలందరు సమానంగాపంచుకోవే నవసమాజాన్ని రూపొందించే బాధ్యతను ఇప్పుడు కాంగ్రెసే నిర్వర్తించడానికి పూనుకొన్నదని కాంగ్రెసు అధ్యక్షులు చెప్పారు.

భారత కమ్యూనిస్టు పార్టీలో ఏర్పడిన అతివాద, మితవాద వర్గాలను గురించి శ్రీ కామరాజ్ ప్రస్తావించి, ఉభయవర్గాల వారు ఒకరినొకరు నమ్మరని చెప్పారు.

ప్రజలుధనాన్నిగాక, పనిచేయడాన్ని ఆరాధించేసమాజస్థాపనకై కృషి చేయాలని శ్రీ కామరాజ్ ఉద్బోధించినపుడు ప్రజలు మరొక పర్యాయం సుదీర్ఘ హర్షం వెలిబుచ్చారు. దురదృష్టవశాత్తు ఆధునిక సమాజంలోని ప్రజలకు కష్టపడి పనిచేయడంపట్ల ఆసక్తిలేదని ఆయన విచారం వెలిబుచ్చారు.

కాంగ్రెస్. ప్రజల ఆమోదంతో సోషలిస్టు సమాజాన్ని నెలకొల్పాలని నిర్ణయించినపుడు, అట్టి కృషిని నిరోధించడానికే స్వతంత్రపార్టీ అవతరించిందని శ్రీ కామరాజ్ చెప్పారు. ధనిక వర్గాల వారి అభివృద్ధికి అవరోధంకలుగుతుందని

(మిగతా 2వ పేజీలో)



మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయ ద్విశతి స్నాతకోత్సవ సభలో ఉపన్యసిస్తున్న దృశ్యం. వైస్ చాన్సలర్ శ్రీ పుల్లారెడ్డి చాన్సలర్ శ్రీ పట్టాభి వేదిక పై ఉన్నారు.

చౌ ఎన్‌లై ఒత్తిడికి మావో లొంగుబాటు

ఒడుదుడుకుల మార్గంలో ఉధృతంగా సాగిన "సాంస్కృతిక విప్లవం" కొత్త మలుపు

టోక్యో జనవరి 30 (పి. టి. ఐ.)

మావ్ సేటుంగ్ తలపెట్టిన సాంస్కృతిక విప్లవాన్ని ఒడుదుడుకుల మార్గం నుండి తప్పించడానికి చైనాప్రధాని చౌఎన్‌లై, సాంస్కృతిక విప్లవమండలి అధిపతి చెన్ పోటా చేసిన ప్రయత్నాలు ఫలించినవనడానికి సూచనలు కనిపిస్తున్నాయి

రాజధానినగరమైన పెకింగ్‌కు రెడ్‌గార్డుల అరాజక పాలననుండి సైన్యం (రెడ్ ఆర్మీ) సహాయంతో విముక్తి కల్పించి, కొత్తపాలక వ్యవస్థకు అప్పగించడం చౌఎన్‌లై, చెన్ పోటాలు సాధించిన రెండుముఖ్య విజయాలలో ఒకటి

రెడ్‌గార్డుల అక్రమాలను అడ్డాచివేయవలసిందిగా సైన్యాన్ని ఆదేశిస్తూ మావ్ సేటుంగ్ చేత ఒక అష్టసూత్ర ప్రకటన మను చేయించటం నాయకద్వయం సాధించిన రెండవవిజయం.

ఇక సాంస్కృతిక విప్లవంఎలా జరగాలనే విషయమై మావోతో చెవన్‌లై, చెన్ పోటాలు చర్చిస్తున్నారు.

అంతర్యుద్ధం

చైనాలోని సివిల్ ఎయిర్ లైన్స్‌ను సైన్యం స్వాధీనపరుచుకున్నట్టు టాస్ వార్తాసంస్థ మాస్కోలో ప్రకటించినది.

సీకియాంగ్ రాష్ట్రంలో గత శుక్రవారం రాత్రి జరిగిన పోరాటాలలో 70 మంది మరణించినట్టు ఎ.ఎఫ్.పి విలేకరి పెకింగ్ నుండి తెలియచేస్తున్నారు.

రెడ్ గార్డులు ఎవరిప్రాంతాలకువాళ్లు వెళ్ళిపోయి, పనులలో చేరాలని. "అభివృద్ధి నిరోధకుల"పై చెయిచేసుకోవడంలాంటి చర్యలకు తలపడరాదని మావో సేటుంగ్ ప్రకటనలో పేర్కొన్నారు.

మావో అనుకూలదళాల ముట్టడి

టోక్యో, జనవరి 30 (ఏ.పి)

మావో అనుకూల సైనికదళాలుసింకియాంగ్ రాష్ట్రంలో తిరుగుబాటుదళాల స్థావరాలను ముట్టడించినవని పెకింగ్‌లో గోడ వార్తా పత్రికలు ప్రకటించినవి.

సోవియట్ రష్యాను అనుకొనిఉన్న ఈ రాష్ట్రంలో ఇంకా ఇరువర్గాల మధ్య కాల్పులు కొనసాగుతున్నట్టు ఈ పత్రికలు ప్రకటించినవి.

మావో అనుకూలవర్గంతో చేరిపోవాలన్న చౌఎన్‌లై ఆదేశాన్ని స్థానిక సైనికదళాలు త్రోసివుచ్చినవి.

సింకియాంగ్ రాష్ట్రంలో మావో వ్యతిరేక సైనికదళాలు పోరాటం తిరిగి ప్రారంభించినట్టు పెకింగ్‌లో గోడ వార్తాపత్రికలు వెల్లడించినవి.

ప్రెసిడెంట్ లీషావ్‌చికి అనుకూలమైన ప్రధమపదాతిదళం సైనికులు గత శుక్రవారంనాడు రెండవపాయుధ కవచశకటదళం సైనికులపై దాడి చేశారనీ కవచశకటదళంసైనికులలో అధికసంఖ్యాకులు మావో అనుకూలురనీ గోడపత్రికలో ప్రచురించిన వార్తలలో వివరించారు.

సంఘర్షణలను నివారించడానికై ఇరువర్గాల మధ్య జరిగిన రాజీ చర్చలు విఫలంకాగా రాష్ట్రంలో తిరిగి పోరాటం ప్రజ్వరిల్లినది ఇంతవరకు ఊరాష్ట్రములో జరిగిన సంఘర్షణలలో వందమంది మరణించి ఉంటారని అంచనా.

శనివారం అర్ధరాత్రివేళకూడా ఇంకా పోరాటం కొనసాగుతూ ఉన్నదని ఈ పత్రికా ప్రకటించినది.

సింకియాంగ్ స్థావరంలోగల సైనిక దళాలు మావోపక్షం వహించలేదనీ ఈదళాల వైఖరి ఇంకా అస్పష్టంగానే ఉన్నదనీ ఈ పత్రిక ప్రకటించినదని ఎఫ్.పి. వార్తాసంస్థ టోక్యోలో పెకింగ్ విలేకరి తెలియ చేశారు.

చైనా సైన్యం అధికార దినపత్రికను రెడ్ గార్డులు స్వాధీనం చేసుకోకుండా రక్షణమంత్రి లిన్‌పియావో నిరోధించారు.

ఈ దినపత్రిక కార్యాలయాన్ని స్వాధీనం చేసుకొనరాదని కోరుతూ లిన్‌పియావో ఈనెల 17వ తేదీన రెడ్ గార్డుల ప్రధాన కార్యాలయానికి ఒక లేఖ వ్రాశారు

సాంస్కృతిక విప్లవం సందర్భంలో ఎట్టి అక్రమాలు అత్యాచారాలకు పూనుకోవద్దనీ కొంత నిగ్రహంచూపాలనీ మావో నేడు సైనిక దళాలకు విజ్ఞప్తిచేసారు.

ఈ విజ్ఞప్తిని కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సైనిక ఉపసంఘం ప్రచురించినది.

అక్రమమైన అరెస్టులు, సోదాలు దాడులు అభివృద్ధి నిరోధకులను వీధులలో ఊరేగించడంవంటి చర్యలను విరమించాలని మావో విజ్ఞప్తి చేశారు.

వోట్లు అడగడం వృథాకాలయాపన

ఆగ్రా, జనవరి 30 (సి ఫెన్)

"వోట్ కోసంవచ్చి మా కాలాన్ని వృథాచేయవద్దు" అని వ్రాసిఉన్న పోస్టర్లను ఆగ్రానగరంలో గోడలకు అంటించి ఉన్నారు.

నగరంలో దుకాణాదారులు చిల్లరవర్తకులు. ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతుగా వారి పార్టీపతాకాలను కానీ లేదా ఎన్నికల పోస్టర్లను కానీ తమ దుకాణంలో ప్రదర్శించడానికి ఒప్పుకోవడంలేదు. దీనికి అంగీకరిస్తే తమ వ్యాపారం దెబ్బతింటుందని అంటున్నారు, ఒక పార్టీపట్ల తాము అభిమానం చూపితే, మరొక పార్టీ అభిమానులైన ప్రజలు ఇక మీ దుకాణాన్ని బాయ్‌కాట్ చేస్తారని వారు తెలియ చేశారు.

దారుస్సలామ్ నుండి చైనా సిబ్బంది పయనం

దారుస్సలామ్, జనవరి 30

నేడు ఇక్కడి నుండి 17 మంది చైనీయులు స్వదేశానికి పయనమై వెళ్లారు. వారిలో ముగ్గురు దౌత్యోద్యోగులుకూడా ఉన్నట్టు తెలుస్తున్నది.

ఆజంజాహిమిల్లు కార్మికుల బోనస్‌పై ట్రిబ్యునల్ అవార్డు రద్దు

సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, జనవరి 30 (పి. టి. ఐ)

ఆజంజాహిమిల్లు యాజమాన్యానికీ, కార్మికులకూ గల వివాదంలో తీర్పు చెప్పేటప్పుడు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ట్రిబ్యునల్ పొరపాటు చేసిందనీ, ఈ అవార్డును రద్దుచేస్తూ సుప్రీంకోర్టు నేడు తీర్పు చెప్పింది. కార్మికుల అప్పీలును కొట్టివేస్తూ, యాజమాన్యం అప్పీలును ఈ వ్యాయస్థానం అంగీకరించింది.

1960-61 సంవత్సరానికిలాభాలతో ఎలాంటి సంబంధం లేకుండానే కార్మికులకు రెండువారాల వేతనం బోనస్‌గా ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించింది. అయితే బోనస్ గురించి లెక్కకట్టడంలో "మిగులు ఉన్న"దని భావిస్తూ మూడువారాల వేతనం ఇవ్వాలని ట్రిబ్యునల్ అవార్డు ఇచ్చింది. అదనంగా మరొక వారం వేతనం బోనస్‌గా ఇవ్వాలన్న అచార్డు సక్రమం కాదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

17 వేల టన్నుల గోధుమతో రష్యానౌక ఇండియా పయనం

న్యూఢిల్లీ జనవరి 30 (పి.టి.ఐ)

భారత దేశానికి కానుక రూపంలో రెండు లక్షల టన్నులమేర గోధుమ సరఫరాచేసే సోవియట్ యూనియన్ కార్యక్రమంలో భాగంగా 17 వేల టన్నుల గోధుమతో 'లెజెన్కె' అనే నౌకరష్యానుండి బయలుదేరినట్టు టాస్ ప్రకటించింది.

సమ్మెను విరమించి ప్రభుత్వోద్యోగులు తిరిగి పనికి హాజరు

హైదరాబాద్, జనవరి 30

ఎన్. జి. ఓలు తదితర అల్పాదాయ వర్గఉద్యోగులు సమ్మె విరమించి తిరిగి పనిలోకి రావడంతో రాష్ట్రమంతటా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు ఆరురోజుల తర్వాత నేడు మళ్ళీ మామూలుగా పనిచేసినవి.

సంయుక్త కార్యాచరణసమితి నాయకులు నిన్నరాత్రి 12 గంటల తర్వాత ముఖ్యమంత్రితో చర్చలు జరిపినమీదట సమ్మె విరమించాలన్న నిర్ణయాన్ని గైకొన్నారు. వెంటనే ఈ నిర్ణయాన్ని రాష్ట్రమంతటా ఉన్నతమ అనుబంధ సంఘాలకు టెలిగ్రాముల ద్వారా తెలియపరచారు.

ఉద్యోగులు కనుక సమ్మె విరమించినట్టయితే రక్షణ నిబంధనలను ఉపయోగించి కఠినమైన చర్యలు గైకొనాలని నిర్ణయించి ప్రభుత్వం అన్ని పర్యాట్లు చేసినది. కాని రక్షణ నిబంధనలను ఉపయోగించవలసిన అవసరం లేకుండానే ముఖ్యమంత్రితో సంయుక్త కార్యాచరణ సమితి నాయకులు జరిపినచర్చల ఫలితంగా సమ్మె విరమించబడినది.

రష్యాలో క్షిపణి విధ్వంసక క్షిపణి

వాషింగ్‌టన్, జనవరి 30 (రాయిటర్)

అణ్వస్త్రాన్ని చేరడానికి కొన్ని వందల మైళ్ళ ముందే క్షిపణిని అడ్డగించి శక్తిహీనం చేయగల లేదా ధ్వంసం చేయగల ఒక "ఎక్స్‌రే" క్షిపణి విధ్వంసక క్షిపణిని రష్యా కనిపెట్టినదని యు. ఎస్. న్యూస్ అండ్ వర్ల్డ్ రిపోర్ట్ అనే పత్రిక వ్రాసినది.

వారలలో పేర్కొన్న ప్రకారం గనక ఈ ఎక్స్‌రే క్షిపణిని చేసినట్టయితే అమెరికా నిర్మించి పెట్టుకొన్న ఖండాంతర రాకెట్లన్నీ వ్యర్థమైపోతాయని ఆ పత్రిక వ్రాసినది

స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన మృత వీరులకు జాతి శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, జనవరి 30 (పి టి.ఐ)

యావత్ భారత జాతి నేడు రెండు నిముషాల సేపు మౌనం వహించి. స్వాతంత్ర్య సమరంలో అసువులర్పించిన మృతవీరులకు శ్రద్ధాంజలి ఘటించింది

'మృతవీరులసంస్మరణ దినంగాజరుపుకుంటున్న జనవరి 30వ తేదీనే జాతి పిత మహాత్మాగాంధీ పదొమ్మిదేళ్ళక్రితం హంతకుడి తుపాకీగుళ్ళకు గురయైనారు.

నేడు మధ్యాహ్నం సరిగా పదకొండు గంటలకు ఫాక్టరీలు వర్క్‌షాపులలో పని నిలిపివేసారు. ఆఫీసువాణి కూడా రెండు నిముషాల పాటు ప్రసారాలను నిలిపివేసినది. రోడ్లపై తిరుగుతున్న వాహనాలు ఎక్కడివి అక్కడే నిలిచిపోయినవి. 11 గంటలకు బయల్దేరవలసిన రైళ్ళు. విమానాలు నౌకలను మరో రెండు నిముషాలపాటు నిలిపివేసారు.

ఢిల్లీలోనేడు ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ రాజఘాట్‌లో గాంధీజీ సమాధివద్ద పుష్పగుచ్చాలు సమర్పించి అయనకు శ్రద్ధాంజలి ఘటించారు.

త్రివిధ బలాలకు చెందిన 150 మంది సైనికులు ఆయుధాలు అవనతంచేసి గౌరవవందనం చేసారు. సైనికదళానికి చెందిన వాద్యబృందం వారు 'చరమగీతం' ఆలాపించారు.

రాజఘాట్ వద్ద జరిగిన ఈ ఉత్సవంలో కేంద్రమంత్రులు స్థానిక కాంగ్రెసువాదులు వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

వైమానిక దళాధిపతి ఎయిర్ మార్షల్ అర్జున్ సింగ్, నౌకాదళాధిపతి అడ్మిరల్ ఏ.కె. చటర్జీ సాయుధదళాల ఉపప్రధానాధికారి లెఫ్టినెంట్ జనరల్ కె.యస్. కోహ్లీ, వివిధ వేలాలాయాలవారులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు

హైదరాబాద్: సరిగా పదకొండు గంటలకు నగరంలో ప్రభుత్వ కార్యాలయాలు. దుకాణాలు ఫ్యాక్టరీలలో పని నిలిపివేసి రెండు నిముషాల పాటు మౌనం వహించి మృతవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

11 గంటలకు సైరన్ మ్రోగగానే రోడ్లపై తిరుగుతూ ఉన్న శకటాలు. ఎక్కడివి అక్కడే నిలిచిపోయినవి.

గాంధేయవిధానమే శరణ్యం

వర్ధంతి సభలో స్వామీ రామానంద తీర్థ ఉద్బోధ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జనవరి 30

మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా నేటి సాయంకాలం "శాంతి యాత్ర" ఊరేగింపు జరిగింది. ఈ ఊరేగింపు గాంధీభవనం చేరుకొన్న తరువాత సభ జరిగింది. ఇది ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి ఆధ్వర్యాన జరిగింది

ఈసభకుస్వామీరామానంద తీర్థ అధ్యక్షత వహించారు. దేశంలో చెలరేగుతున్న హింసా విధానాలను ఖండిస్తూ ఇవి ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన అన్నారు. ప్రస్తుత పరిస్థితి నుండి విముక్తి పొందడానికి గాంధేయ విధానాల అవలంబన మొక్కటే మార్గమని స్వామీ రామానంద తీర్థ చెప్పారు.

శ్రీ ప్రభాకర్ జి. శ్రీ పి. సత్యనారాయణ కేశవరావు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ కూడా ప్రసంగించారు. ముందుగా కార్యదర్శి శ్రీ పి. వి. రావు స్వాగతం చెప్పారు. శ్రీ పారసిమల్ జైన్ వందన సమర్పణ చేశారు.

ఎన్నికల పర్యటనకై విజయవాడకు ముఖ్యమంత్రి ప్రయాణం

హైదరాబాద్, జనవరి 30 (పి టి.ఐ)

ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి ఇవ్వాళ ఉదయం విమానంలో లయలు దేరి విజయవాడ వెళ్లారు. ఎన్నికల పర్యటన కార్యక్రమాన్ని ఆయన కొనసాగిస్తారు.

ఉద్యోగుల కోర్కెల సందర్భంలో రాష్ట్రఆర్థికమంత్రి, ఎన్.జి.ఓ నాయకుల మధ్య జరిగిన చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడినకారణాన, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పర్యటన కార్యక్రమాన్ని రద్దుచేసుకొని నిన్న మధ్యాహ్నం రాజధానికి తిరిగివచ్చారు.

రేపటిఉదయం విజయవాడకు వేళితే కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్‌ను, ముఖ్యమంత్రి అక్కడ కలుసుకొని. ఎన్నికల సందర్భంలో ఆయన జరిపే రెండురోజుల రాష్ట్రపర్యటనలో పాల్గొంటారు.

ముఖ్యమంత్రి ఫిబ్రవరి 3 వ తేదీన హైదరాబాద్‌కు తిరిగివస్తారు.

రేపటినుండి వనస్పతి ధర హెచ్చింపు

న్యూఢిల్లీ, జనవరి 30 (పి టి.ఐ)

ఫిబ్రవరి ఒకటవ తేదీనుండి వనస్పతి రేట్లను హెచ్చిస్తున్నట్టు కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ ప్రకటించింది.

వేరుశనగ నూనెధర విపరీతంగా పెరగడంవల్ల అ హెచ్చింపు అవసరమైనట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆ ప్రకటనప్రకారం ఆంధ్రప్రదేశ్ తో సహా దక్షిణ రాష్ట్రాలలో చిల్లరగా గరిష్ఠధర పదహారున్న కిలోగ్రాముల డబ్బా 82 రూపాయలు 71 పైసలు ఉంటుంది. వాలుగు కిలోల టిన్ను 21 రూపాయల 94 పైసలు, రెండు కిలోల టిన్ను 11 రూపాయల 26 పైసలు, ఒకకిలో అయితే రూపాయల ఒకపైన ధర ఉంటుంది. అయితే వివిధ ప్రాంతాలలో వేసే పన్నులను గణనలోకి తీసుకోలేదు కాబట్టి వినియోగదారు చివరకు ఇంకా ఎక్కువ డబ్బుపెట్టి వనస్పతి కొనుగోలు చేసుకోవలసి ఉంటుంది.

విద్యుచ్ఛక్తిబోర్డు సిబ్బంది సమ్మె

విశాఖపట్నం, జనవరి 30 (యు.ఎన్.ఐ)

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా వేతనాలు కావాలని ప్రభుత్వం మన్నించకపోతే తమ కోర్కెను సాధించుకొనే నిమిత్తం విద్యుచ్ఛక్తి బోర్డుకు చెందిన ఆంధ్రప్రాంతంలోని వాలుగుగురు [illegible] నిన్నటి నుండి సమ్మె చేస్తున్నారు.

సమ్మెకారణ విద్యుచ్ఛక్తి సరఫరాకు అంతరాయం కలుగలేదు.

విద్యుచ్ఛక్తి కార్మికులకు తాత్కాలిక సమాధానం

వేజ్‌బోర్డు పరిశీలన

న్యూఢిల్లీ, జనవరి 30 (పి టి.ఐ)

విద్యుచ్ఛక్తి పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులకు తాత్కాలిక సమాధానం ను జారీ చేయాలన్న సమస్యను వేజ్‌బోర్డు పరిశీలిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఈ వేజ్‌బోర్డు తన సిఫారసులకు తుది రూపం ఇవ్వడానికి పూర్వం బోర్డు సమావేశం జనవరి 19వ తేదీ నుండి 28వ తేదీ తరువాత నుండి కాకతరకే ఈ కార్మికులకు తాత్కాలిక సమాధానమైనా ఇవ్వాలా అనే విషయాన్ని పరిశీలింతవచ్చును.

పంచాంగం

మంగళవారం, జనవరి 31

శ్వన్తిశ్రీ చాంద్రమాన పరాభవనామ సంవత్సర పుష్య కృష్ణ షష్ఠి రాత్రి గం. 7-21 నిం॥ల వరకు తదుపరి సప్తమి. హస్త ఉదయం గం. 8-48 నిం॥ల వరకు. తర్వాత చిత్త. వర్జ్యం సాయంత్రం గం. 4-19నిం॥ల నుండి గం.5-49 నిం॥ల వరకు

దినమంతయు సర్వసాధారణముగా అశుభము. ఉదయము వ్యాపార సంబంధ విషయములకూ, క్షౌరాంగ సంబంధ విషయములకూ, గృహావసతి యందు మార్పులకూ, ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్పెక్యులేషన్‌కూ శుభము కాదు.

మధ్యాహ్న సాయంసమయములు ఔరంగసభలకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, వ్యాపారపు ఒప్పందములకూ, బంధుమిత్రుల నుండి సహాయాపేక్షకూ శుభము కాదు.

వ్యాపారరంగం:- వెండిబంగారములు, స్టాకులు, షేర్ల ధర తగ్గును. మూనెలు, నూనెగింజలు ప్రతి. జనపనార, యధాతథముగా నుండును.

"ఉచితకాల భావ్యమైన
యత్నవిధిగదా నమగ్ర
ఫలత్వంబు నొందు....."

—తిక్కన (భారతము)

ఆంధ్రభూమి

మంగళవారం, 31 జనవరి 67

నాగరికంగా ముగిసిన ఆందోళన

సుఖాంతంగా ముగిసిన వివాదం ఏదైనా సంతృప్తిని కలిగిస్తుంది. సంతోషాన్ని సైతం కలిగిస్తుందా అని ప్రశ్న వేస్తే సమాధానాన్ని యివ్వగల్గడం అనేకానేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఆరు దినాలపాటు సాగిన రాష్ట్ర ఎన్.జి.వోల ఆందోళన, పని మానివేయడం అనే వివాదం ముదురుపాకంలోకి పడకండా ముందుగానే ముగిసింది. వివాదమంటూ వచ్చాక కొన్ని ఎగుడుదిగుడులు, బేరసారాలు తప్పవు. ఎన్.జి.వోలకు సంఖ్యాబలం ఉంటే రాష్ట్రప్రభుత్వానికి అధికార బలం ఉంది. ఆరు రోజులపాటు నడచిన తతంగంలో. చివరకు అది ముగియడంలో, ఎవరు గెలిచారు, ఎవరు ఓడిపోయారు, అనే పద్ధతి ఆలోచనకు తావులేకండా ఉభయవర్గాలూ నేర్పుగా వ్యవహరించాయి. ఉభయులూ కొంత కొంత దిగివచ్చారు. ఇటువంటి పద్ధతినే "తునితగువు" అంటారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు త్వరితంగా నిర్ణయం తీసుకుని, సమస్యను దాదాపు మొగ్గలోనే తుంచివేశారు జనరల్ ఎన్నికల సమయం దూసుకువస్తున్నది సిబ్బందితో కఠుకుగా వ్యవహరించడానికి యిది వేళగాని వేళ ఐనప్పటికీ, సిబ్బంది అడిగిన కోర్కెలను ఆయన పూర్తిగా తీర్చలేదు. ప్రభుత్వానిదే పైచెయ్యి అన్నట్లుగా వ్యవహరించారు అటువంటి అభిప్రాయం అందరికీ కలిగిస్తూనే, సిబ్బందీ కోర్కెలలో సగభాగం తీర్చడానికి అంగీకరించారు

ఆదివారంనాడు కొంతవరకూ అదొక రకమైన తతంగం నడిచింది. సంయుక్త కార్యాచరణ సమితి నాయకులు ఒక ఘట్టంలో చేసిన తీర్మానపు మూల ప్రయోజనమేమిటో వారికే తెలియాలి. అనవసరమైన తీర్మానాన్నొకటి చేసి పరిస్థితిని కొన్ని గంటలసేపు ఎటూ తేలని స్థితిలో ఉంచారు చివరకు ముఖ్యమంత్రి యివ్వదలచుకున్న ఆర్థిక సహాయాన్నే ఆమోదించారు.

ఆమోదించడంలో పొరపాటుందని కాదు; అదే సరియైన నిర్ణయం. తాము తలపెట్టిన ఆందోళనకు ఫలితం దక్కింది అంత కన్న ఎక్కువ ఫలితం రాదని తెలుసు. మధ్యలో ప్రగల్భపూరితమైన తీర్మానాన్నొకటి చేసి సాగసు చెడగొట్టడందేనికి? తత్ఫలితంగా ప్రతిష్ఠ కొంత వన్నెతగ్గింది గాని యినుమడించలేదు ఉద్యమాలను నడిపేవారు ఎక్కడికక్కడ లోతుగా ఆలోచించి అడుగువేయాలి మధ్యలో రకరకాల ప్రలోభాలకు లోనుకారాదు. సంఘంలోనే బహుముఖంగా ఆలోచించే శక్తులు ఉండవచ్చు. ప్రతిఘట్టం దగ్గిరా కోర్కెలను సవరించడానికి ప్రారంభిస్తే ఉద్యమం పెడదారి పడుతుంది.

కార్యాచరణ సమితి దీర్ఘయోచనచేసి ప్రారంభంలో అడిగిన రెండు ముఖ్యమైన కోర్కెలనూ మొదట్లో తిరస్కరించినా, ఆదివారంనాడు ముఖ్యమంత్రిగారు అంగీకరించారు. ఆ తరవాత ఉద్యమాన్ని కొనసాగించడానికి నైతిక ప్రాతిపదిక ఎక్కడున్నది? అప్పుడు మళ్లీ కోర్కెలను స్వల్పంగా మార్చినప్పటికీ రసాభాస అవుతుంది తప్ప మూల లక్ష్యం దెబ్బతింటుంది. సమ్మె రోజులను సెలవు దినాలుగా పరిగణించడం, ఉద్యమంలో పాల్గొన్న వారికి యితర విధాల "సర్వీసు రూల్సు" ప్రకారం హాని కలగకండా చూడడం—మొదలైన అంశాలను సర్దుబాటు చేసుకోవచ్చును గదా!

ఏమైతేనేం, కొద్ది గంటలు సమితి నాయకులు తటపటాయించినప్పటికీ. చివరకు సరియైన నిర్ణయానికి రావడం సంతోషకరం; అదే విధంగా-ఆ కొద్ది గంటల కారణంగా అధికార దండనకు సమాయత్తమవాలనే ఆలోచన ముఖ్యమంత్రిగారికి కలిగినప్పటికీ. సమితి నాయకులు మనస్సు మార్చుకున్నాక ఆయనకూడా అదే విధంగా మనస్సు మార్చుకుని, కొద్ది గంటల విషయాన్ని విస్మరించి మూలసమస్య పరిష్కారానికి ప్రాధాన్యమివ్వడం అంతకన్నా సంతోషకరం.

ఉన్న పరిధిలో అందరూ నాగరికంగా ప్రవర్తించారు. గొడవలేకండా సమస్య తేలిపోయింది. సిబ్బందీ సరిగ్గా యిప్పుడే సమస్యనెందుకు లేవదీయాలి? ఇంతకాలమూ లేనిది యింత త్వరితంగా నిర్ణయానికి ఎలా రాగల్గారు? ఇదంతా ఎన్నికల ప్రభావం కాదా?— అని ప్రశ్నలు వేస్తే సమాధానం అందరికీ తెలుసు. ఎన్నికలే కారణం కావచ్చు; ఐతే నేటి విలువలే దేశవ్యాప్తంగా అలా ఉన్నప్పుడు, విమర్శకు తావు లేకపోగా ఉదారంగా ప్రవర్తించిన ముఖ్యమంత్రి గారినీ. నిగ్రహంతో వ్యవహరించి ఉన్నంతలో సంతృప్తిపడిన సమితి నాయకులనూ అభినందించక తప్పదు.

రాజకీయ పర్యావలోకనం

ఆఫ్ఘనిస్తాన్, భారతదేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలు

(ఆఫ్ఘన్ రాజు ప్రస్తుతం భారతదేశంలో అధికార పర్యటన జరుపుతున్నారు ఈసందర్భంలో ఉభయ దేశాల మధ్య చిరకాలంగా వస్తున్న సంబంధాల గురించి వివరించే ఈ వ్యాసం ప్రచురిస్తున్నాము-సం.)

ఈనాటి ఆఫ్ఘనిస్తాన్ ప్రాంతాన్ని గురించి చరిత్రలో ప్రస్తావన ఋగ్వేదంలోనే కనిపిస్తుంది. కుభ. సువస్తు అనే నదుల పేర్లు రెండిటిని ఆ వేదంలో పేర్కొన్నారు. వాటిని ఇప్పటి కాబూల్. స్వాత్ నదులుగా గుర్తించారు. సువస్తు అనే పేరు సుందర నదనాలను స్ఫురింపచేస్తుంది ఈనాటికి ఋగ్వేదంలో ఆ పేరు ఉపయోగించడాన్ని బట్టి. ఆనాటి తిరాల వెంబడి. ఆర్యుల జనపదం ఒకటి ఉండేదని తెలుస్తుంది

ఇలాంటి భోగట్టాలనుబట్టి. పంజాబ్ ప్రాంతంలో నివసించే ఆర్యుల సంతతి వారికి వేదకాలంలో. ఆఫ్ఘనిస్తాన్‌తో సన్నిహిత సంబంధాలు ఉంటూండేవని తేలుతుంది.

ఆ తరువాత కాలాలలో పశ్చిమ ప్రాంతాలు, పర్షియన్లు, గ్రీకుల పార్థియన్లు, సిథియన్లు కుషానులపలుకుబడికి ప్రభావానికి గురిఅయినప్పటికీ అక్కడి భారతీయ సంస్కృతి మాత్రం చెరిగిపోలేదు.

తూర్పు ఆఫ్ఘనిస్తాన్‌లో జలాలాబాద్ దగ్గర బయల్పడిన అశోకుని శిలాశాసనం. బేగ్రామ్ అనేచోట ఫ్రెంచి పరిశోధకులు ప్రవ్వితిసిన శిథిలాలూ అతకు పూర్వ మెలయటపడిన అనేకశాసనాలూ వాణాలూ. భారతదేశానికి అవతలగా ఆఫ్ఘనిస్తాన్‌తో ఉన్నటూండిన సంబంధ బాంధవ్యాలను గురించిన భోగట్టాను తెలియచేస్తాయి.

ఆఫ్ఘనిస్తాన్‌లో బౌద్ధమూ, బ్రాహ్మణమూ రెండూ బాగా ప్రచారంలో ఉండేవి. హడ్డా అనేచోట తవ్వకాలు జరుపగా, వేలకొద్దీ బౌద్ధస్థూపాలూ కుశిలాలూ. దాదాపు 500 శిల్పకళాఖండాలు బయటపడ్డాయి. బామియాన్ అనేచోట పరిశోధనలు జరుపగా కుడ్యచిత్రాలూ, సంస్కృత వ్రాతప్రతులు అమూల్యమయినవి వెలికి వచ్చాయి. కాబూల్‌కి వాయవ్యదిశగా ఐయర్ ఖానే కొండసమీపాన, ఎంతో ఉన్నతమైన బుద్ధవిగ్రహాలూ సుందర చిత్రాలతో కూడిన గుహలేకాకుండా సూర్యభగవానుని విగ్రహం ఒకటే. గుప్తవంశపు రాజుల కాలంనాటి శిల్పకళను ప్రతిబింబించే శిథిల దేవాలయం ఒకటే బయట పడ్డాయి. ఇక బేగ్రామ్ అనే ప్రదేశంలో, కుషానుల కాలంలో, మథురప్రాంతపుకళాకారులు తయారు చేసిన దంతపు వస్తువులు అనేకం దొరికాయి వీటన్నిటినీబట్టి ఈ ప్రాంతం అంతటికీ. మత సాంస్కృతిక. కళారంగాలలో. భారతదేశంతో ఎంత ప్రగాఢమయిన సన్నిహితాయత సంబంధాలు ఉంటూ ఉండినదీస్పష్టమవుతుంది.

క్రీ. శ. 405-411 సంవత్సరాల మధ్యకాలంలో. హడ్డా ఇంకా మరికొన్ని ప్రదేశాలను సందర్శించిన ప్రఖ్యాత యాత్రికుడు. ఫాహియాన్ సాంస్కృతికంలో భారతదేశపు ప్రభావం ఆఫ్ఘనిస్తాన్‌పైన ఎంతగానో విస్తరించిందని పేర్కొన్నారు. స్వాత్ నదీ లోయను గురించి ప్రస్తావిస్తూ ఆయన "నిజానికి ఇది ఉత్తర భారతదేశంలో ఒక భాగమే. అక్కడి సామాన్య ప్రజల భోజన పద్ధతులూ, వస్త్రధారణ గీతులూ, అక్కడి మోస్తరుగానే ఉన్నాయి. బుద్ధుని శాసనాలు ఎంతో అంతే. బాగా ప్రచారంలో ఉన్నాయి" అని వ్రాశాడు.

ఆఫ్ఘన్ భారతీయ జీవన విధానాలు

ఇక ఇటీవలికాలంలో. మన రెండు దేశాల ప్రజల జీవన విధానాలను గమనించినట్లయితే. సారూప్యం కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది. సాంఘిక వ్యవస్థలోనూ ఆచార సంప్రదాయాలలోనూ ఎన్నో పోలికలు గోచరిస్తాయి.

సర్వసాధారణంగా ఉమ్మడి కుటుంబాలు తటస్థపడుతూంటాయి. రెండు దేశాలలోనూ భారతదేశంలో మాదిరే ఆఫ్ఘనిస్తాన్‌లోకూడా, పల్లె జీవనానికి, గ్రామాలు ప్రజల నిదర్శనాలుగా ఉంటున్నాయి. జాతీయ జీవనంలో ఎంతగా అతర్భాగమైనప్పటికీ గ్రామ జీవనానికి పెద్ద పెద్ద పట్టణాలలో ప్రజల జీవన విధానానికి చాలా వ్యత్యాసాలు ఉంటున్నాయి.

ఇరుగుపొరుగున చిరకాలంగా ఎంతో సఖ్యతగా సన్నిహితంగా వ్యవహరిస్తున్న ఆఫ్ఘనిస్తాన్ భారతదేశాలు రెండిటి ఐక్యతా ధోరణులలో సహితం సారూప్యం గోచరిస్తుంది.

ఆఫ్ఘనిస్తాన్ ప్రధానమంత్రి ఒకసారి అన్నట్టు మన ఉభయదేశాల మధ్య మైత్రి "కొత్తదేమీ కాదు. అలాగని, అది కేవలం పాత పరిచయంగానే ఉండిపోవటంకూడా మాఅభిమతంకాదు. ఎందుచేతనంటే: పాత వాటినిగురించి సాధారణంగా పట్టించుకోవటం అటూ ఉండదు. మనమధ్య మైత్రి, నిత్య నూతన మయినదిగానూ, చైతన్యమయినది గానూ పలప్రద మయినదిగానూ మేము సర్వదా పరిగణిస్తూ ఉంటాము" అన్నారు. నిజానికి, అది అరు సంవత్సరాలుఅయినప్పటికీఈమధ్య కాలంలో ఆదేశానికి బ్రహ్మాండమైన సైనిక. సాంకేతిక "సహాయం" లభించినప్పటికీ. అక్కడ ఒక్క జాతీయ పారిశ్రామికసంస్థకూడా నెలకొల్పబడలేదు. ఒక పత్రికారచయిత చెప్పినట్లుగా "కాంగోదేశపు ఆర్థిక వ్యవస్థ విదేశస్థులకే ఉపయోగపడుతోంది".

ఇదేమాట ప్రతినిధి అయిన పరేలా ఒక దేశపు సహజ సంపదలపై ఆ దేశానికుండే సర్వం సహాధికారాన్ని సాయుధ బలప్రయోగద్వారా ఎవరూ తొలగించజాలరని, తమదేశం పదేపదే కాలుని ప్రాంతంలో తమ హక్కులను పునర్వ్యవస్థీకరింపదలచిందనిఅన్నాడు. లిబియా ప్రతినిధి అయిన సెన్స్ మాట్లాడుతూ. అభివృద్ధిచెందిన దేశాలు యుద్ధానికి ఉపయోగపడే ముడి పదార్థాలను నిల్వచేసివుండడమనే పనిని చేయకూడదని. అది వర్తమాన దేశాల వాణిజ్యానికి నష్టం కలిగించుతుందనీ చెప్పబడిన తీర్మానంపట్ల తమ సంతృప్తిని ప్రకటించాడు. ఇటీవల అమెరికా వోల్ ప్రామ్‌ను. నగరాన్ని అమ్మడం మూలంగా బొలీవియా ఆర్థిక వ్యవస్థకు పెద్ద దెబ్బ తగిలిన సంగతిని ఉదహరించాడు.

కనుపప్పు కలిగించే విషయాలు

ఆర్థిక రంగంలో వర్తమాన దేశాలతో పశ్చిమ దేశాలకున్న సంబంధాలనూ. సోషలిస్టు దేశాలకున్న సంబంధాలనూ పోల్చిచూడటం అవసరం. వర్తమాన దేశాలకు ఆర్థిక. సాంకేతిక సహాయాన్ని ఇచ్చేటప్పుడు సోషలిస్టు దేశాలు నిర్బంధపు షరతులను వేటినీ విధించవు. సంపూర్ణ సమానత్వం అనే ప్రాతిపదిక పైనే ఆ సంబంధాలను నెలకొల్పుకుంటాయి.

ఉదాహరణకు సోవియట్ యూనియన్, అనేక విధాలుగా వర్తమాన దేశాలను బలపరుస్తోంది. స్వతంత్ర ఆర్థిక వ్యవస్థను నెలకొల్పుకోవానికి, పరాధీనత నుండి విముక్తి పొందడానికి. జాతీయ పరిశ్రమలను నిర్మించుకోడానికి సహాయ పడుతోంది. ప్రభుత్వరంగాన్ని నెలకొల్పడానికీ అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వాలు నిర్వహించవలసిన పాత్రకూడున్న ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకుని సోవియట్ యూనియన్ ఆయా ప్రభుత్వాలతో వ్యవహరిస్తోంది. 1954-55 సంవత్సరంలో సోవియట్ యూనియన్ రెండువర్తమాన దేశాలతో మాత్రమే ఆర్థిక సహకార ఒడంబడికలు చేసుకుంది. నేడు 30 ఆసియా. ఆఫ్రికా దేశాలతో అలాంటి ఒడంబడికలు చేసుకుంది.

వర్తమానదేశాలకు సోవియట్ యూనియన్ చాలా తేలిక షరతులమీద (తక్కువవడ్డీ దీర్ఘకాల వాయిదాలు. ఆ దేశాలు సంప్రదాయకంగా ఎగుమతి చేసే సరకుల రూపంలోనే అప్పులను తీర్చుకోవడం మొదలైన షరతులమీద) రుణాలను మంజూరుచేస్తోంది వర్తమాన దేశాలకు సోవియట్ యూనియన్ సహాయంతో ఒక ముఖ్యమైన అంశం,ఆయా దేశాల జాతీయ సాంకేతిక నిపుణులను తర్ఫీదుచేయడం. సోవియట్ సహాయంతో నేడు ఆ దేశాలలో 60శాతానికి పైగా విద్యాసంస్థలు నెలకొల్పబడ్డాయి. గత కొలది సంవత్సరాలలోనూ సోవియట్ నిపుణులు వర్తమాన దేశాలకు చెందిన నిర్మాణ పథకాలలో పాలుపంచుకొని స్థానిక సాంకేతిక నిపుణులకూ. కార్మికులకూ తర్ఫీదు నిచ్చారు. వర్తమాన దేశాలకు చెందిన చాలామంది విద్యార్థులు నేడు సోవియట్ యూనియన్‌లో ఉన్నత విద్యల నభ్యసిస్తున్నారు.

ఐక్యరాజ్య సమితిలో పైన చెప్పిన తీర్మానానికి అమెరికా ప్రతిపాదించిన సవరణ వీగిపోయింది రెండవ కమిటీలోనూ. సర్వసభ్య సమావేశంలోనూ కూడా ఆసవరణ తోసివేయబడింది. ఒక్క గౌతమాలా దేశం మాత్రమే ఆ సవరణను బలపర్చింది.

అన్ని దేశాలకూ తమ సహజ సంపదలపై సర్వం సహాధికారం ఉంటుంది; అనే తీర్మానాన్ని ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం ఆమోదించడమనేదినిస్సందేహంగాఒకపెద్ద రాజకీయ విజయమేగాక అభివృద్ధి చెందుతున్న దేశాలకూ వాటిని బలపర్చే సోషలిస్టు దేశాలకూ ఒక గొప్ప నైతిక విజయం కూడ.

ఏ దేశపు సహజ సంపదలపై ఆదేశానికే సర్వంసహాధికారం

ప్రతిదేశపు జాతీయాభివృద్ధి దృష్ట్యా ఆ దేశంలోవున్న ఖనిజ సంపదలపై ఆదేశానికేసర్వంసహాధికారంవుంటుంది. అనే విషయాన్ని ధృవపరుస్తూ ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది ఆమెరికా బ్రిటన్ బెల్జియం దేశాలు ఎటూ ఓటు చేయకుండా వుండటం గమనించవలసిన విషయం

ఈ తీర్మానం ముసాయిదా రెండవ కమిటీలో చర్చింపబడినప్పుడు తీవ్రమైన వాదోపవాదాలు జరిగాయి ఆ తరువాత సర్వసభ్య సమావేశంలోకూడ ఈ వాదోపవాదాలు కొనసాగింపబడ్డాయి. తమ దేశంలోనున్న విదేశీ పెట్టుబడిదారీ సంస్థల మేనేజిమెంటులో తమ పాత్రను విస్తృతమొనర్చుకునే హక్కు వర్తమానదేశాలకు వుంది అనే విషయంపైన వాటిలో వచ్చేలాభాలలో ఎక్కువ భాగం దేశాభివృద్ధికే ఉపయోగింపబడాలి అనే విషయంపైన సంఘర్షణ వచ్చింది. అమెరికన్ ప్రతినిధివర్గ ఒక సవరణను ప్రతిపాదించింది. అదేమిటంటే ఆయాదేశాలలోని ఖనిజ సంపదలపై వారికుండే సర్వంసహాధికారం ప్రైవేటుకంపెనీలకు మాత్రమేపరిమితం చేయబడాలి ఈ సవరణను ప్రతిపాదించడంలో వారి ఉద్దేశం ఇతర దేశాలలో వున్న తమ పెట్టుబడులకు ప్రత్యేక హక్కులు గ్యారంటీలు వుండాలని దీనికి అంగీకరిస్తే అసలు ఆ తీర్మానమే నిష్ప్రయోజన మవుతుంది.

ఈ విషయంలో వర్తమాన దేశాల అభిప్రాయం వేరుగా వుంది.

దోచుకొనబడుతూన్న సంపద

రెండవ కమిటీలో మాట్లాడుతూ జాంబియా మంత్రి మినివింగా, ఆఫ్రికాలోని అపారమైన ఖనిజ సంపదలలో విదేశీ ఉత్పత్తిదారులే ధనికులవుతున్నారని పేర్కొన్నారు. పెరూ నియస్ వార్తాపత్రిక అయిన 'ఎల్ కమెర్షియో' ఇలా రాసింది "విదేశీ గుత్తపెట్టుబడిదార్ల చేతులలో వున్న చమురులాంటి ఖనిజ సంపదలు విదేశస్థులకు లాభం చేకూర్చి పెడుతున్నాయేగాని దేశపు ఆర్థికాభివృద్ధికి ఎంత మాత్రం తోడ్పడటం లేదు. దేశపు సంపదలన్నీ విదేశీయులకు తరలించబడుతున్నాయి దేశంలో దారిద్ర్యం తాండవించుతోంది"

విదేశీ "ఆర్థిక సహాయ" ఫలితంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు బైటినుంచి వచ్చే సంపదకూ. దేశంనుంచి బైటికిపోయే సంపదకూ మధ్యగల అఘాతం పెద్దది అవుతోంది. 1960-64 సంవత్సరాల మధ్యకాలంలో అమెరికన్ గుత్త పెట్టుబడిదారీ ప్రయివేటుసంస్థలు ఆసియా. ఆఫ్రికా. లాటిన్ అమెరికా దేశాలలో పెట్టిన పెట్టుబడులు 1160 కోట్ల డాలర్ల నుండి 1260 కోట్ల డాలర్లకు పెరిగింది. అదేకాలంలో ఆ పెట్టుబడులమీద వచ్చిన లాభాలు 1000 కోట డాలర్లు. ఈ పెట్టుబడులవల్ల వర్తమాన దేశాలు పొందేలాభం శూన్యమనే చెప్పాలి. అందుచేత ఈ పరిస్థితిలో మార్పురావాలని ఆ దేశాలు కోరడం సహజమే.

ఈ తీర్మానం ముసాయిదా సు తయారుచేసిన పన్నెండు దేశాలు (ఐక్య అరబ్ రిపబ్లిక్, పోలాండ్, అల్జీరియా బర్మా, ఇరాక్, ఇరాన్, సూడాన్, యుగోస్లావియా, యుగోస్లావియా) వర్తమాన దేశాల సహజ సంపదలను దోచుకుంటూన్న విదేశీ పెట్టుబడి దార్లకున్న ప్రత్యేక హక్కులను మార్చవలసిన సమయం వచ్చింది భావిస్తున్నాయి. 'విచారకరమైన స్వానుభవం" దృష్ట్యా లిబియా, మొరాకో దేశాలుకూడ ఈ తీర్మాన ప్రతిపాదకులలోచేరదలచాయి. తమ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన చమురు శాసనాన్ని విదేశీ కంపెనీలు ప్రతిఘటిస్తున్నాయనీ "ఉత్పత్తిఖర్చులు తగ్గించుకోవడం" అనే మిషతో తమ

ఎమ్. మాగ్జిమోవ్

కంపెనీలలో పనిచేస్తూన్న లిబియన్ దేశస్థులను ఉద్యోగాలనుండి తొలగించడం మొదలైన రకరకాల చర్యలను అవి అవలంభిస్తున్నాయని, ఆవిధంగా తమ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాయని లిబియా ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. తమ దేశంలోవున్న విదేశీ కంపెనీలు జాతి వెలి విధానాన్ని అనుసరించుచున్నాయని లిబియన్ పత్రికలు అరోపిస్తున్నాయి. లిబియన్ కార్మికులకు బదులు విదేశీ కార్మికులనే తెచ్చిపెట్టుకుంటున్నాయి. స్థానిక కార్మికులకు తమ సాంకేతిక విజ్ఞానస్థాయిని అభివృద్ధి చేసుకునేదుకు అవకాశం ఇవ్వడంలేదు. ఈ సందర్భంలో "అల్ హకీకా" అనే పత్రిక ఇలా ప్రశ్నించింది "ఈ రంగంలో అనుభవం ద్వారా సంపాదింపబడిన విజ్ఞానం మా దేశానికి ఎప్పుడు అందజేయబడుతుంది? మా దేశసంపదను విదేశాలకు తరలించడమనేది ఎప్పుడు అంతమవుతుంది?"

ఆర్థిక స్వాతంత్ర్యం తప్పనిసరి

ఏ దేశానికైనా జాతీయ స్వాతంత్ర్యానికి ఆర్థిక స్వాతంత్ర్యం ఒక తప్పని సరియైన నిబంధనేది సర్వసర్వత్రా ఆమోదింపబడుతూన్న సత్యం. కాని ఆసియా. ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల విషయంలో మాత్రం ఆర్థిక స్వాతంత్ర్యమనేది అర్థంలేని మాటగా తయారవుతోంది. వారి దేశ సంపదలపై వారికే సర్వం సహాధికారం వుండటం లేదు. వలస విధానానికి అయువుపట్టు అయిన విదేశీ ప్రయివేటు పెట్టుబడులను అదుపులోపెట్టే హక్కు వారికిలేకుండా పోతోంది.

చిలీదేశపు ప్రతినిధి అయిన ఫిగుయెరోవా. సమితి సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ విదేశీ పెట్టుబడిదారులు వర్తమానదేశాలలోని ఖనిజసంపదలను దోచుకోవడం మూలంగా అదాయ విభజనలో అవ్యాయం జరుగుతోందని పేర్కొన్నాడు. భారతప్రతినిధి అయిన కౌల్ బంగా ఘాపైనమాటలు ఉపయోగించాడు. విదేశీ గుత్తపెట్టుబడిదార్ల బెదరింపులనుండి వర్తమానదేశాలకు రక్షణ కల్పింపబడాలి అని డిమాండ్ చేశాడు.

కాంగో ఒక ఉదాహరణగా పేర్కొనబడింది. ఆ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి అరు సంవత్సరాలుఅయినప్పటికీఈమధ్య కాలంలో ఆదేశానికి బ్రహ్మాండమైన సైనిక. సాంకేతిక "సహాయం" లభించినప్పటికీ. అక్కడ ఒక్క జాతీయ పారిశ్రామికసంస్థకూడా నెలకొల్పబడలేదు. ఒక పత్రికారచయిత చెప్పినట్లుగా "కాంగోదేశపు ఆర్థిక వ్యవస్థ విదేశస్థులకే ఉపయోగపడుతోంది".

ఇదేమాట ప్రతినిధి అయిన పరేలా ఒక దేశపు సహజ సంపదలపై ఆ దేశానికుండే సర్వం సహాధికారాన్ని సాయుధ బలప్రయోగద్వారా ఎవరూ తొలగించజాలరని, తమదేశం పదేపదే కాలుని ప్రాంతంలో తమ హక్కులను పునర్వ్యవస్థీకరింపదలచిందనిఅన్నాడు. లిబియా ప్రతినిధి అయిన సెన్స్ మాట్లాడుతూ. అభివృద్ధిచెందిన దేశాలు యుద్ధానికి ఉపయోగపడే ముడి పదార్థాలను నిల్వచేసివుండడమనే పనిని చేయకూడదని. అది వర్తమాన దేశాల వాణిజ్యానికి నష్టం కలిగించుతుందనీ చెప్పబడిన తీర్మానంపట్ల తమ సంతృప్తిని ప్రకటించాడు. ఇటీవల అమెరికా వోల్ ప్రామ్‌ను. నగరాన్ని అమ్మడం మూలంగా బొలీవియా ఆర్థిక వ్యవస్థకు పెద్ద దెబ్బ తగిలిన సంగతిని ఉదహరించాడు.

కనుపప్పు కలిగించే విషయాలు

ఆర్థిక రంగంలో వర్తమాన దేశాలతో పశ్చిమ దేశాలకున్న సంబంధాలనూ. సోషలిస్టు దేశాలకున్న సంబంధాలనూ పోల్చిచూడటం అవసరం. వర్తమాన దేశాలకు ఆర్థిక. సాంకేతిక సహాయాన్ని ఇచ్చేటప్పుడు సోషలిస్టు దేశాలు నిర్బంధపు షరతులను వేటినీ విధించవు. సంపూర్ణ సమానత్వం అనే ప్రాతిపదిక పైనే ఆ సంబంధాలను నెలకొల్పుకుంటాయి.

ఉదాహరణకు సోవియట్ యూనియన్, అనేక విధాలుగా వర్తమాన దేశాలను బలపరుస్తోంది. స్వతంత్ర ఆర్థిక వ్యవస్థను నెలకొల్పుకోవానికి, పరాధీనత నుండి విముక్తి పొందడానికి. జాతీయ పరిశ్రమలను నిర్మించుకోడానికి సహాయ పడుతోంది. ప్రభుత్వరంగాన్ని నెలకొల్పడానికీ అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వాలు నిర్వహించవలసిన పాత్రకూడున్న ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకుని సోవియట్ యూనియన్ ఆయా ప్రభుత్వాలతో వ్యవహరిస్తోంది. 1954-55 సంవత్సరంలో సోవియట్ యూనియన్ రెండువర్తమాన దేశాలతో మాత్రమే ఆర్థిక సహకార ఒడంబడికలు చేసుకుంది. నేడు 30 ఆసియా. ఆఫ్రికా దేశాలతో అలాంటి ఒడంబడికలు చేసుకుంది.

వర్తమానదేశాలకు సోవియట్ యూనియన్ చాలా తేలిక షరతులమీద (తక్కువవడ్డీ దీర్ఘకాల వాయిదాలు. ఆ దేశాలు సంప్రదాయకంగా ఎగుమతి చేసే సరకుల రూపంలోనే అప్పులను తీర్చుకోవడం మొదలైన షరతులమీద) రుణాలను మంజూరుచేస్తోంది వర్తమాన దేశాలకు సోవియట్ యూనియన్ సహాయంతో ఒక ముఖ్యమైన అంశం,ఆయా దేశాల జాతీయ సాంకేతిక నిపుణులను తర్ఫీదుచేయడం. సోవియట్ సహాయంతో నేడు ఆ దేశాలలో 60శాతానికి పైగా విద్యాసంస్థలు నెలకొల్పబడ్డాయి. గత కొలది సంవత్సరాలలోనూ సోవియట్ నిపుణులు వర్తమాన దేశాలకు చెందిన నిర్మాణ పథకాలలో పాలుపంచుకొని స్థానిక సాంకేతిక నిపుణులకూ. కార్మికులకూ తర్ఫీదు నిచ్చారు. వర్తమాన దేశాలకు చెందిన చాలామంది విద్యార్థులు నేడు సోవియట్ యూనియన్‌లో ఉన్నత విద్యల నభ్యసిస్తున్నారు.

ఐక్యరాజ్య సమితిలో పైన చెప్పిన తీర్మానానికి అమెరికా ప్రతిపాదించిన సవరణ వీగిపోయింది రెండవ కమిటీలోనూ. సర్వసభ్య సమావేశంలోనూ కూడా ఆసవరణ తోసివేయబడింది. ఒక్క గౌతమాలా దేశం మాత్రమే ఆ సవరణను బలపర్చింది.

అన్ని దేశాలకూ తమ సహజ సంపదలపై సర్వం సహాధికారం ఉంటుంది; అనే తీర్మానాన్ని ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం ఆమోదించడమనేదినిస్సందేహంగాఒకపెద్ద రాజకీయ విజయమేగాక అభివృద్ధి చెందుతున్న దేశాలకూ వాటిని బలపర్చే సోషలిస్టు దేశాలకూ ఒక గొప్ప నైతిక విజయం కూడ.

ఎన్నికల ప్రచారానికి నాట్యకత్తెలు

లక్నో, జనవరి 30 (ఎఫెన్)

ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికలలో పోటీచేస్తున్న మాజీ జాగీర్దార్లు, జమీందార్లు ఎన్నికల ప్రచారంలో నాట్యకత్తెలను కూడా ఉపయోగిస్తున్నారు.

ఆట-పాటలతో ప్రజలను వినోద పరచి వారి వోట్లు అర్థించే నిమిత్తం మాజీ భూస్వాములవర్గానికి చెందిన అభ్యర్థులు కొందరు పెద్ద పెద్ద మొత్తాలుఇచ్చి నాట్యకత్తెలను నియోగిస్తున్నారు.

లక్నో నుండి కలకత్తా, బొంబాయి నగరాలకు పూర్వం వలసపోయిన నాట్యకత్తెలు ఈగిరాకీ తగలడంతో ఇక్కడకు తిరిగి వస్తున్నారు.

డిసెంబర్‌లో రాష్ట్రంలో ఐదు కొత్తకంపెనీల అవతరణ

హైదరాబాద్, జనవరి 30

ఆంధ్రప్రదేశ్‌లో 1966 డిసెంబరులో వాల్‌చంద్ తాండూర్ సిమెంటుకంపెనీ లిమిటెడు మరో ఒక పబ్లిక్ కంపెనీ మూడు ప్రయివేటు కంపెనీలు నమోదు చేయబడ్డాయి. మద్రాసు రాష్ట్రంలో లోగడ నమోదయిన శ్రీ సారదీ స్టూడియోస్ ప్రయివేటు లిమిటెడు సంస్థ తమ రిజిస్ట్రడు కార్యాలయాన్ని ఈ రాష్ట్రానికి జరిపికొన్నారు. మరో రెండు కంపెనీలు పనిచేయడం లేనందున కంపెనీల జాబితా నుంచి తొలగించారు.

పబ్లిక్ పోరి లిమిటెడు అన్న కంపెనీ రాజస్థాన్‌లోని ఫైపూర్ ఉద్యోగ్ లిమిటెడు కంపెనీలో విలీనం కావడానికి అనుమతికోసం ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో దరఖాస్తు పెట్టుకున్నారు. శాపిక్ ఇండియా లిమిటెడు కంపెనీ. ఇండియన్ డిటోనేటర్సులిమిటెడు కంపెనీతో విలీనం కావడానికి అనుమతికోసం ఆంధ్రప్రదేశ్ హై

టెండర్ నోటీస్

1. స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్, పత్తర్ గట్టి బ్రాంచిలో ధరావతు పైకం చెల్లించి చలాన్ జతపరుస్తూ నిర్ణీతఫారములో సీల్ వేసి టెండర్లు 10-2-67 సా. 4-00 గంటల వరకు అందజేయవలెను. అట్టిహాటిని విప్పేయ్యే యెడల ఆదేరోజు సా. 4-30 కు తెరుస్తారు.

2. టెండర్ షెడ్యూల్ కు దరఖాస్తు 8-2-67 వరకు తీసుకొనెదరు. టెండర్ షెడ్యూళ్ళను, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్ లో టెండర్ షెడ్యూల్ ఖరీదును చెల్లించినట్టి చలాన్ చూపించి దిగువ సంతకంచేసినవారి కార్యాలయం నుండి 8-2-67 నుండి. 9-2-67 వరకు పొందవచ్చును.

3. విధమైన కారణం చూపించక ఏ టెండరయినా లేక అన్ని టెండర్లు అంగీకరించుట లేక నిరాకరించుటకు స్థాయీసంఘానికి హక్కు గలదు.

వరుస సంఖ్య	వివరము	అంచనా పైకం	కోరబడిన పైకం	ఖరీదు	గడువు
1.	జమిస్తాన్‌పూర్ . హరి నగర్, భారత్‌నగర్ లలోఎస్.డబ్ల్యు. డ్రెయిన్ నిర్మాణం	10 00/-	240/-	3/-	2 నెలలు
2.	చంచల్ గూడాలో ఇంటి నెం. 18-9-219 వద్ద ఎస్. డబ్ల్యు డ్రెయిన్ నిర్మాణం	3700/-	90/-	2/-	ఒక నెల
3.	గౌలిపుర ఆటస్థలం వద్ద 8 సీట్ల పాయిఖానా నిర్మాణం (8-కాల్)	7300/-	184/-	2/-	ఒక నెల
4.	బాలాగంజ్ లో 4 సీట్ల పాయి ఖానా నిర్మాణం (8-కాల్)	4.000/-	98/-	2/-	ఒక నెల
5.	శాస్త్రి నగర్, భారత్ నగర్ లలో 8సీట్ల పాయిఖానా నిర్మాణం	10 460/-	250/-	2/-	2 నెలలు
6.	పలక్ నుమావద్ద 8సీట్ల పాయి ఖానా నిర్మాణం	10,000/-	240/-	3/-	2 నెలలు
7.	మహబూబ్ బాగ్ లో కమాన్ చాందిభవన్ వరకు ఎస్. డబ్ల్యు. డ్రెయిన్ నిర్మాణం	6.900/-	186/-	2/-	ఒక నెల
8.	నారాయణగూడ. న్యూసైన్సు కాలేజీవద్ద 3 సీట్ల మూత్ర శాల నిర్మాణం (8-కాల్)	2050/-	51/-	2/-	ఒక నెల
9.	చిక్కడపల్లిలో ఎస్. బి. ఎస్. వేయుట (8-కాల్)	4760/-	120/-	2/-	ఒక నెల
10.	చిక్కడపల్లిలో మహబూబ్ బ్లాక్ వద్ద ఎస్.డబ్ల్యు డ్రెయిన్ నిర్మాణం (8-కాల్)	4000/-	98/-	2/-	ఒక నెల
11.	చిక్కడపల్లి. నర్సింగరావు పండు లో ఎస్. డబ్ల్యు. డ్రెయిన్ నిర్మాణం.	4000/-	98/-	2/-	ఒక నెల
12.	లంగర్ హౌజ్ వద్ద 4 సీట్ల పాయిఖానా నిర్మాణం	4000/-	98/-	2/-	ఒక నెల
13.	శాలిబండ జల్ పల్లి లో ఎ188/18ఎ,ఎ188/18ఎ/1- వద్ద ఎస్. బి ఎస్. వేయుట	3250/-	76/-	2/-	ఒక నెల
14.	నౌబత్‌పహాడ్ లో డ్రెయినేజ్ కనెక్షన్, బాత్ అండ్ డబ్ల్యు. సి ఎస్, మాత్రశాలకు ఎస్. బి ఎస్. వేయుట	19 000/-	470/	4/-	2 నెలలు
15.	శాలిబండ లాల్ దర్వాజలో ఎ254/12 వద్ద ఎస్. బి. ఎస్. వేయుట	3950/-	98/-	2/-	ఒక నెల
16.	మొగల్ పురాలో 2 సీట్ల మూత్రశాల నిర్మాణం (8-కాల్)	1600/-	40/-	2/-	ఒక నెల
17.	మొగల్‌పురాలో 2 సీట్ల మూత్రశాల నిర్మాణం (8-కాల్)	1600/-	40/-	2/-	ఒక నెల
18.	జాంబాగ్ లో 2 సీట్ల మూత్ర శాల నిర్మాణం (8-కాల్)	1600/-	40/-	2/-	ఒక నెల
19.	గాంధీనగర్ లో 4 సీట్లపాయి ఖానా నిర్మాణం (8-కాల్)	5600/-	187/-	2/-	ఒక నెల
20.	ఎర్రమంజిల్ లో, రామా కోపరేటివ్ హౌసింగ్ సొసైటి లేఔట్ లో డ్రెయిన్ సీవర్ వేయుట.	12996/-	320/-	3/-	2 నెలలు
21.	బాకారంలో శ్రీ అచ్చయ్య అండ్ మహమ్మద్ ఇసాక్, లేఔట్ లో డ్రెయినేజ్ సీవర్ వేయుట.	28 000/-	600/-	4/-	3 నెలలు
22.	నల్లకుంటలోనల్లకుంటకోపరేటివ్ హౌసింగ్ సొసైటి లేఔట్ లో డ్రెయినేజ్ సీవర్ వేయుట.	13600/-	435/-	3/-	2 నెలలు
23.	అంబర్ పేట న్యూనల్లకుంటలో 4 సీట్ల పాయిఖానా నిర్మాణం (8-కాల్)	5,400/-	130/-	2/-	ఒక నెల
24.	గగన్‌మహల్ లో డి/26/1 వద్ద ఎస్. బి. ఎస్. వేయుట.	4200/-	100/-	2/-	ఒక నెల
25.	అబుపాతకీయవద్ద ఎస్.డబ్ల్యు. డ్రెయిన్ నిర్మాణం.	5150/-	125/-	3/-	ఒక నెల
26.	అగ్నిరిపురాలో ఎస్. డబ్ల్యు. నిర్మాణం	12.000/-	300/-	3/-	3 నెలలు
27.	ముస్తాయిద్ పురా, బడీ బౌలీలో 64.7 ఎస్. డబ్ల్యు. డ్రెయిన్ నిర్మాణం.	3,600/-	78/-	2/-	ఒక నెల

హైద్రాబాద్ -అం.ప్ర

(కె. వి. ఎన్. చార్)
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
డ్రెయినేజ్ డివిజన్. ఎమ్. సి. హెచ్.

శస్త్రచికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒకవేళ మీరు చిన్నతనములో చెడుగాతిరిగినను లేక వయసుతాటిన కారణంగా బలహీనతగాను మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తీసుకొనుటవలనరోగము నయముకాక విసుగుచెందిన యెడల ఈ దినమే ప్రఖ్యాతిగాంచిన

డా॥రాయ్ గవర్నమెంట్ రిజిష్టర్డ్ నెర్వ్ స్పెషలిస్టు

చాలావిధములైన గుప్తరోగములను నయముచేసిన వారిని కలుసుకొని పోగొట్టుకున్న శక్తిని ఆరోగ్యమును యౌవనమును మరల 24గంటలలో పొంది తమజీవితమును సుఖవంతము చేసుకొనుడు.

వరములయొక్క బలహీనతకు మందువల్ల వేళాకు విద్యుచ్ఛక్తి యంత్రములవలనకూడా బాగు చేయబడును. దీనివలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము: ఉ. గం.8-00నుండి గం.1. సా. గం.4నుండి 9-30

రాయ్ మెడికల్ హాల్
1వ అంతస్తు, సెంట్ మేరీస్ రోడ్, మనోహర్ టాకీస్ సమీపమున
సికింద్రాబాద్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
దేశీయ వైద్య శాఖ

ప్రకటన

ఆయుర్వేద యునానీ మందుల కాంపౌండర్ల శిక్షణ కోర్సులలో అభ్యర్థులను చేర్చుకోవడానికి గడువును 1-2-1967 తేదీ సాయంత్రం 4గంటల వరకు పొడిగించడమైనది.

(సం) జి హనుమంతరెడ్డి
స్పెషల్ ఆఫీసరు.
ఇండియన్ మెడిసన్ డిపార్ట్‌మెంట్
హైద్రాబాద్

కావలెను

హైదరాబాద్ లో ప్రముఖ ఆస్పత్రి జేషన్ లో గృహ నిర్వాహక పదవికి దరఖాస్తులు కోరుచున్నారు. దరఖాస్తుదారు గృహ నిర్వహణలో కనీసం 5 సంవత్సరాల అనుభవం పొందియుండాలి అనగా తన క్రింద పనిచేసే ఉద్యోగుల కంట్రోలు చేయుట మరియు తృప్తిపరచే స్వభావంతో నివసించే గదుల పరిశుభ్రంగా వుంచుట, లినెన్ కర్టెనుల మార్చుట మొదలగు పనులు నిర్వహించవలెను. దరఖాస్తుదారు. ఇంగ్లీషు హిందీ బాగా మాట్లాడగలిగి యుండాలి వయస్సు 35 మరియు 50 సంవత్సరముల మధ్య వుండవలెను. యోగ్యతలు అనుభవంప్రకారం వేతనం రు: 250-25-500 స్కేలు మరియు కరువుభత్యం కలిగియుండును ఎన్నికైన వ్యక్తి 6 మాసములు ప్రొబేషన్ లో వుండాలి. ప్రొబేషన్ కాలంలో అభ్యర్థి తృప్తికరంగా పనిచేసే యెడల. సంస్థ నిబంధనల ప్రకారం ప్రావిడెంట్ ఫండ్, సెలవు మున్నగు సౌకర్యములు పొందగలడు. స్థానిక అభ్యర్థులకు ప్రాముఖ్యం

హైదరాబాద్ నుండి కాక ఇతర ప్రదేశములనుండి దరఖాస్తులు పంపినవారు తమ స్వంతఖర్చులతో హైదరాబాదుకు ఇంటర్వ్యూకు రావలెను. దరఖాస్తుదారు యోగ్యతలు. పూర్వానుభవంతో పాటు చెస్టిమోనియల్స్ సర్టిఫికెట్లు మరియు కాపీలు జతపరచవలెను.

దరఖాస్తులు బాక్సు నెం. ఎ.బి-5 ఆంధ్రభూమికి వ్రాస్తూ 20-2-1967 లోపు అందునట్లు పంపవలెను.

కృష్ణా మిఠాయిలు
కె.సి.పి. లిమిటెడ్
ఉయ్యూరు & మద్రాసు
Criterion-KCP-935Ta

హైదరాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, అదిలాబాద్ జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్స్
మెస్సర్స్ మోరేశ్వర రామకృష్ణ సాతే కంపెనీ
బాంబాగీరోడ్, హైదరాబాద్

రీజనల్ రీసర్చ్ లాబొరేటరీ
(సైన్‌టిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసర్చ్ కౌన్సిల్)

టెండర్ నోటీస్

దిగువ సుదహరించిన వాటిని 1-4-1967 నుండి ప్రారంభించి ఒక సంవత్సరానికి, నింపుట, రవాణా చేయుట బాళీ చేయు పనికి సి.పి డబ్ల్యు డి. ఎమ్ ఇ ఎస్, రైల్వేలచే ఆమోదించిన రిజిష్టరయిన ప్రముఖ రవాణా కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు కోరుచున్నారు.

(1) మౌలాలి రైల్వే స్టేషన్‌నుండి లాబొరేటరీ, ఆవరణలోకి బొగ్గు (2) లాబొరేటరీనుండి, హైదరాబాద్ సికింద్రాబాద్‌లోని కొనుగోలు దార్లకు కోల్ సైట్. (3) లాబొరేటరీ నుండి సికింద్రాబాద్‌లో రైల్వే వాగన్లలో కోల్ సైట్ నింపుట.

టెండర్లు కాపీకి రు. 2/- చొప్పున టెండర్ ఫారములు మేమే ఆఖరు తేదీ: 21-2-1967. పూర్తి చేసిన టెండర్లు స్వీకరించే ఆఖరు తేది 22-2-1967 సా: 3-00 గం: లాబొరేటరీ కార్యాలయంనుండి పూర్తి వివరములు పొందవచ్చును.

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
రీజనల్ రీసర్చ్ లాబొరేటరీ
హైద్రాబాద్

ఇండియాతో ఇతోధిక వాణిజ్య సంబంధాలకై చెకోస్లావాకియా కృషి

నగరంలో రాయబారి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 30

భారతదేశంతో ఇతోధికంగా వ్యాపారం చేయడానికే పారిశ్రామిక ఒప్పందాలు ఏర్పాటు చేసుకోవడానికే తమదేశం కుతూహల పడుతున్నదని భారతదేశంలో చెకోస్లావాకియా రాయబారి జరోస్లావ్ కోహౌర్ నేటి సాయంకాలం ఇక్కడ చెప్పారు.

ఇటీవల భారతదేశం సందర్శించిన చెకోస్లావాకియా ఉపప్రధాని, నిపుణుల బృందం ఈ ఉభయదేశాలమధ్య పారిశ్రామికంగా మరింత సన్నిహిత సంబంధాలు నెలకొనడానికి పునాదులు వేశారని ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు.

చెకోస్లావాకియా భారత దేశానికి 100 కోట్ల రూపాయల వరకు రుణం ఇచ్చింది. ఇందులో 40కోట్ల రూపాయల వరకు ఇంకా ఉపయోగించుకొనవలసి ఉంది ఈ ధనంతో ట్రాక్టర్ల నిర్మాణ కర్మాగారం వంటి కొత్త పరిశ్రమలు నెలకొల్పడం. ఉన్న వాటిని విస్తరింపజేయడానికగల అవకాశాలను పరిశీలిస్తున్నాము అని ఆయన చెప్పారు.

ఆర్థిక, వాణిజ్య, సాంకేతిక సహకార విషయాలపై ఏర్పడిన చెకోస్లావాకియా సంయుక్త సమితి రెండవ సమావేశం ప్రేగ్ లో సెప్టెంబర్ మాసంలో జరుగుతుందనీ ఈ సమావేశం కొత్త వ్యాపార ఒప్పందాలను గురించి, కొత్త పరిశ్రమలలో సహకరించడం గురించి పరిశీలిస్తుందని ఆయన చెప్పారు.

ఈ ఉభయ దేశాల మధ్య కుదిరిన ప్రస్తుత వాణిజ్యపు ఒప్పందం వచ్చే సంవత్సరం సంగుస్తుందనీ మరొక కొత్త దీర్ఘకాలిక వ్యాపారపు ఒప్పందం కుదుర్చుకోవడం గురించి ఉభయ దేశాల ప్రభుత్వాలుఇదివరకే పరిశీలిస్తున్నాయనీ ఆయన చెప్పారు.

ఉభయ దేశాల మధ్య వాణిజ్యం పెరిగిపొందు తూండడం పట్ల ఆయన హర్షం ప్రకటించారు. గత సంవత్సరం ఈ వ్యాపారం 65 కోట్ల రూపాయల వరకు పెరిగిందనీ ఈ సంవత్సరం లో జరిగిన వ్యాపారానికి ఇది పదిరెట్లు ఎక్కువనీ ఆయన చెప్పారు.

కాంగ్రెస్ విజయానికి తిరుగుబాటువర్గమే అవరోధం

ఎ. ఐ. సి. సి. కార్యదర్శి సాదిక్ అలీ ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జనవరి 30

రానున్న ఎన్నికలలో ఇండిపెండెంట్లుగా పోటీ చేస్తున్న తిరుగుబాటు కాంగ్రెసు వాదులవల్లనే కాంగ్రెసు విజయానికి అవరోధం ఏర్పడవచ్చు తప్ప ప్రతిపక్షాలవల్ల కాదనే అభిప్రాయంతో ఎఐ సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ వక్కాణించారు.

ఆ విధంగా ధిక్కరించే కాంగ్రెసీ వాదులపై సమయం వచ్చినప్పుడు తీవ్రమైన చర్యలు తీసుకొంటారని నేడు ఇక్కడ పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ ఆయన చెప్పారు. ఎ ఐ సి సి. ఆదేశాన్ని సారం ఇప్పటికే కొంతమందిపై పి సి.సి. చర్యలు తీసుకొని ఉండవచ్చని ఆయన అన్నారు.

తమకు విజయం చేకూరకుండా చూడడానికి పి సి సి. అధ్యక్షుడే యత్నిస్తున్నారనే ఆరోపణలు నిజాయనీయిలు ఒక్క మంత్రిమండి కూడా ఆటువంటి ఆరోపణలేదనీ ఆయనచెప్పారు. ఆ విషయాలను పరిశీలించడానికి ఎన్నికల అనంతరం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తారు. ఈ పరిస్థితి కొన్ని రాష్ట్రాలలో మాత్రమే ఉన్నది. తగు మెజారిటీతో కాంగ్రెసు పార్టీయే రాష్ట్రాలలో తిరిగి అధికారంలోకి వస్తుందనికూడా అయన ఆశాభావం ప్రకటించారు.

తెలంగాణా ప్రాంతంలోని కొన్ని జిల్లాలలో ఆయన పర్యటించారు.

ఇతర దేశాలపై మనం వాణిజ్యానికి మరింత ఆధారపడవలసి రావడానికి ప్రభుత్వ ఆర్థిక విధానాలే కారణమనే విమర్శలో ఆయన ఏకీభవించలేదు తొలి రెండు ప్రణాళికలూ కొంతవరకు విజయవంతమైనాయనీ, విదేశీదురాక్రమణ. అనావృష్టివల్ల మూడవ ప్రణాళిక లక్ష్యాలుమాత్రం నెరవేరలేదని ఆయన చెప్పారు.

ప్రతిపక్షమేదీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల స్థితిలో లేదనికూడా శ్రీ సాదిక్ అలీ అన్నారు.

బొంబాయిలోని అన్ని లోక్ సభ నియోజక వర్గాలలోనూ కాంగ్రెసు అభ్యర్థులే గెలుస్తారని ఆయన చెప్పారు.

ఆంధ్రనుండి బియ్యం సరఫరాకు ఏర్పాట్లు: భక్తవత్సలం ప్రకటన

మద్రాస్, జనవరి 29 (ఏ.టి.ఐ)

ఆంధ్రప్రదేశ్ నుండి శీఘ్రగతిన బియ్యం సరఫరా చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని మద్రాసి ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం నేడు ఇక్కడ చెప్పారు.

హైదరాబాద్ నుండి నేటి మధ్యాహ్నం తిరిగి వచ్చిన అనంతరం పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

ఆ సరఫరాకు సంబంధించిన వివరాలను తాను ఇప్పుడు చెప్పజాలనని ఆయన అన్నారు. ఆ విషయంలో ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తున్నదని మాత్రం చెప్పగలనని ఆయన అన్నారు.

కాంగ్రెస్ గెలుపుపట్ల కామరాజ్ ఆశాభావం

భువనేశ్వర్, జనవరి 30 (పిటిఐ)

కాంగ్రెసుకు మొత్తంమీద అన్ని రాష్ట్రాలలోను మెజారిటీ రాగలదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ నేడిక్కడ విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

కేరళ, ఒరిస్సాలలోకూడా కాంగ్రెసుకు మెజారిటీరాగలదనేఆశిస్తున్నారా అని విలేకరులు ప్రత్యేకంగా ప్రశ్నించారు. దానికి ఆయన మాటిగా సమాధానం చెప్పలేదు.

తిరుగుబాటుదార్లను గురించి ప్రస్తావిస్తూ అధికార కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీ చేస్తున్నవారు కాంగ్రెసు సభ్యత్వం కోల్పోయినట్లేనన్నారు.

ప్రస్తుతానికి వీరిని సస్పెండ్ మాత్రం చేశామన్నారు.

కృష్ణాపురంలో గుడిసె కాలిపోయి ముగ్గురు పిల్లల దుర్మరణం

హైదరాబాద్, జనవరి 29 పి. టి ఐ)

అనంతపురం జిల్లా పెనుకొండ తాలూకాలోని కృష్ణాపురం గ్రామంలో నిన్నఒక గుడిసెకు అగ్నిప్రమాదం సంభవించగా అందులో నున్న ముగ్గురు పిల్లలు దుర్మరణం పొందారని నేడిక్కడి అధికారికంగా సమాచారం అంది చిమరణించిన వారిలో ఒకని వయస్సు ఆరేళ్లు, మిగతా ఇద్దరు మూడేళ్ళ వారు.

ఈ ప్రమాదం వగలు ఒంటిగంటకు జరిగిందనీ ఆసమయంలో ఈ పిల్లల తల్లిదండ్రులు ఇంట్లో లేరనీ కూడా ఈ సమాచారం తెలియ జేసింది.

దౌత్యకార్యాలయాల ప్రేలుళ్ళపట్ల అమెరికా, కెనడా విచారం

వాషింగ్టన్, జనవరి 30 (ఎ.పి)

యుగోస్లావ్ రాయబార, కాన్సులేట్ కార్యాలయాల భవనాలపై దౌర్జన్యవాదులు బాంబులు ప్రయోగించడంపట్ల అమెరికా, కెనడాఅధికారులు విచారం ప్రకటించారు.

ఆ సంఘటనపై యుగోస్లావియా ఆక్షేపణ తెలిపింది.

దౌర్జన్యవాదుల ఆచూకీతీసి శిక్షించడానికి పూర్తిగా యత్నిస్తామని రస్క్ హామీ ఇచ్చారు.

వాణిజ్యభూమి

గత 6 నెలల్లో యూనిట్ల అప్పుకం పెరుగుదల

బొంబాయి జనవరి 30

1966వ సంవత్సరం డిసెంబరు నెల 31వ తేదితో అంతమైన అర్ధసంవత్సర కాలంలో యూనిట్ ట్రస్టులో 33 వేల మంది కొత్తగా పెట్టుబడి పెట్టారు

ఇదేకాలంలో 7కోట్ల, 67 లక్షల, 55వేల 3వందల రూపాయిలమేరకు యూనిట్ల కొనుగోలు జరగగా ఒకకోటి 75లక్షల 11 వేల 9వందల రూపాయిల మేరకు యూనిట్లలో తిరిగి కొనుగోలు జరిగింది. ఈతిరిగి కొనుగోలు మొత్తంలో ఒకే ఒకయూనిట్ దారునుండి వచ్చిన ఒకకోటి రూపాయలు చేరిఉంది.

గత సంవత్సరాంతానికి యూనిట్ దార్ల సంఖ్య ఒకలక్షా 63వేలకుపైగా ఉంది

ఈ వివరాలను యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ఒకప్రకటనలో వెల్లడిచేసింది రేపటితోజన (31వ తేది) యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ అమ్మకపుధర 10-50 తిరిగి కొనుగోలుధర 10-00

నగర మార్కెట్

హైదరాబాద్, జనవరి 30

రెడీ ధరలు:-

ఆముదాలు	141-00.
ఆముదం	32-00.
వేరుసెనగ	175-00.
వేరుసెనగ నూనె	45-25.
వేరుసెనగ పిట్టు	47-75.

మద్రాసు స్టాక్ మార్కెట్

మద్రాసు, జనవరి 30

మద్రాసు స్టాక్ మార్కెట్ లో కొత్త భాగాలవ్యాపారం నేడు చురుకుగానే ప్రారంభమైనా ధోరణి మాత్రం తగ్గుదల చూపింది.

ప్లాంటింగ్స్ లోబ్లూమౌంటెన్స్ వాటాల ధర ఒక పైసా పెరియ కరమలై రెండు పైసలు, బొక్కర్ లానీవ్యాలీ రెండు పైసలు తగ్గగా కొచ్చిన్ మలబార్స్ వాటాల ధరలో మాత్రం మార్పులేదు.

టెక్ స్టయిల్స్ లో మదుర మిల్స్ వాటాలధర 15పైసలు తగ్గింది.

రేయాన్స్ లో తిరువాన్కూర్ రేయాన్స్ 45పైసలు పెరిగింది.

మిశ్రమఖాతాలో అశోక్ లీల్యాండ్స్ దాల్మియాసిమెంట్స్ వాటాలలో క్రిందటి ముగింపుధరల స్థాయిలోనే బేరాలు జరిగాయి.

నగర స్టాక్ మార్కెట్

హైదరాబాద్, జనవరి 30

హైదరాబాదు స్టాక్ మార్కెట్ నేడు అధికారికంగా తెరవబడి ఉన్నప్పటికీ ఆపరేటర్లు ఎవరూ ఎవిధమైనఆసక్తి కనబరచక పోవడంతో వ్యాపారం ఏమీ జరగలేదు.

నూనెగింజల ధరలు

బొంబాయి, జనవరి 30

బొంబాయి నూనెగింజల మార్కెట్ లో ముగింపుధరలు మిశ్రమ ధోరణిలో ఉన్నాయి, ఆముదాలలోరేడీ ధర పెద్ద మొత్తంలోతగ్గగా వాయిదా ధర పెరుగుదల చూపింది. మొత్తంమీద ఆముదాలలో 5 వేల క్యాండీల వ్యాపారం జరిగింది.

ఆముదాలు (ఏప్రిల్) ప్రారంభ ధర 143-00 కనిష్టధర142-87 ముగింపు ధర 144-12

వేరుసెనగ రెడీ 107-00 వేరుసెనగ నూనె రెడీ 45-75 ఆవిసెలు (ఏప్రిల్) 167-50

కలకత్తాస్టాక్ మార్కెట్

కలకత్తా, జనవరి 30

కలకత్తాస్టాక్ మార్కెట్ లో గత కొద్దిరోజులుగా పెరుగుదల చూపుతున్న ధరలు నేడుకూడా పెరుగుదలనే చూపాయి ముఖ్యంగా ఒరియంట్ పేపర్స్ ఇండియన్ కేబుల్స్ వాటాల ధరలో ఈ పెరుగుదల బాగాకనపడి ది. మొత్తంమీద వ్యాపారంకూడా బాగానే జరిగి ధోరణిదృఢంగాఉంది.

అలహాబాద్ సమీపాన హౌరాఎక్స్‌ప్రెస్ ఆపి ప్రయాణీకుల దోపిడి

అలహాబాద్, జనవరి 30 యు ఎన్. ఐ.

పయ్యద్ సోరాన్ మనోహర్ గంజ్ స్టేషన మధ్య హౌరా జనతా ఎక్స్‌ప్రెస్‌ను నేటి వేకువజామున ఆపివేసి కొంతమంది ప్రయాణీకులను దోచుకున్నట్టు తెలుస్తున్నది.

ఆ సంఘటనపై దర్యాప్తు జరిపే నిమిత్తం రైల్వే పోలీసుతోపాటు ఒక అధికారి ఆ ప్రదేశానికి వెళ్ళినట్టు అధికారవర్గాలవారు తెలిపారు.

ఆ సంఘటనకు సంబంధించిన వివరాలు అందలేదు.

విజయవాడ సమీపాన ఇంజను పట్టాలు తప్పిన సంఘటన

విజయవాడ, జనవరి30(యు.ఎస్ ఐ)

రామవరప్పాడు, సత్యనారాయణపురం స్టేషన్ల మధ్య షంటింగ్ రైలు ఇంజను పట్టాలు తప్పిన కారణంగా మచిలీపట్టణం విజయవాడ సెక్షన్ లో నేడు నాలుగు గంటలసేపు రైళ్ళ రాకపోకలకు స్వల్పవిరోధం ఏర్పడింది. ఎవరూ గాయపడలేదు.

రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ లిమిటెడ్.
మౌలాలి, సికింద్రాబాద్ -17

కావలెను

1. ముగ్గురు ఫోర్జిమెన్లు:
యోగ్యతలు మెట్రిక్యులేషన్ లేక సమానమైనది.
అనుభవం: ఫోర్జ్ షాప్ లో కనీసం 5 సంవత్సరాలు.
2. ఇద్దరు ఫోర్జిమెన్లు:
యోగ్యతలు: మెట్రిక్యులేషన్ లేక సమానమైనది.
అనుభవం: హెచ్ఎస్టి షాపులో 5 సంవత్సరాలు.
3. ఒక సూపర్ వైజర్:
యోగ్యతలు మెకానికల్ ఇంజనీరింగ్ లో డిప్లమ.
అనుభవం: హీట్ ట్రీట్ మెంట్ అండ్, ఫోర్జ్ ప్లాంట్ ఫినిషింగ్ శాఖలలో కనీసం: 5 సంవత్సరాలు.
4. ఇద్దరు మిల్లర్లు;
యోగ్యతలు: ఐ. టి. ఐ. నుండి ప్యాస్ సర్టిఫికెట్ లేక సమానమైనది.
అనుభవం: డై సింకింగ్ లో 5 సంవత్సరాలు.
5. ఎ. ఇద్దరు టర్నర్లు
బి. ఒక డ్రిల్లరు
సి. ఇద్దరు మార్కర్లు
డి ఇద్దరు ఫిట్టర్లు
ఇ ఒకటూల్ గ్రైండర్
ఎఫ్. ఒక షాపర్.
యోగ్యతలు; ఐ. టి. ఐ నుండి ప్యాస్ సర్టిఫికేట్ లేక సమానమైనది.
అనుభవం: టూల్ రూమ్ లో కనీసం 5సంవత్సరాలు.

పూర్తి వివరాలు పేర్కొనుచూ తెల్లకాగితముపై దరఖాస్తులు పంపవలెను.

(1) పూర్తిపేరు. అడ్రసు(2)వయసు (పుట్టినతేదితో) (3) విద్యా యోగ్యతలు. (4) వివిధ అధికార్లక్రింద పనిస్వభావం చూపుచు సమయము పదవి, తీసుకొన్న వేతనం పేర్కొనుచూ వివరంగా అనుభవం తెల్పాలి. (5) కనీస వేతనం మరియు పనిలో చేరుటకు కావలసిన కాలం.

యోగ్యతలు అనుభవం మొదలగు వాటిని నిరూపించే సర్టిఫికెట్లు, స్టెస్టిమోనియల్స్ కాపీలతో దరఖాస్తులు. సికింద్రాబాద్ -17. మౌలాలిలోని రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ లిమిటెడ్. ప్రొడక్షన్ ఇంజనీర్ కు 11-2-1967 శనివారం లోపు అందజేయవలెను.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

టెండర్ నోటీసు

దిగువ సుదహరించిన పనులకు హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రిజిష్టర్డ్ కంట్రాక్టర్లనుండి సీలు టెండర్లు కోరబడు చున్నవి. టెండర్లు కమిషనర్ కు అడ్రసు చేస్తూ దిగువ సంతకంచేసినవారి కార్యాలయానికి 10-2-67 సాయంత్రం 4 గంటలకు అందజేయాలి. అట్టి టెండర్లు అదే రోజు సాయంత్రం 4-30లకు తెరువబడును.

టెండర్లు స్వచ్ఛంగా అర్థమయ్యేట్లు వ్రాయాలి. తక్కువ టెండర్ అంగీకరించుటకు మున్సిపల్ కమిషనర్ బద్ధుడుకాడు. టెండర్ షెడ్యూల్ ఎమ్. పి. హెచ్. లైబ్రరీ శాఖనుండి పొందవచ్చు.

వ. సం.	పనిపేరు	అంచనా పైకం	2½% శాతం కోరబడిన పైకం	పనిపూర్తి చేయవలసినగడువు	టెండర్ ఖరీదు
1.	పురానాపూల్ నుండి రంగయ్యగుడివరకునిమెంట్ రోడ్ కురెండు వైపుల సిమెంటు స్తంభాల నిర్మాణం.	27000/-	675/-	4 నెలలు	3/-
2.	నాంపల్లి దయానంద నగర్ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం.	25000/-	625/-	..	3/-
3.	చుడిబజార్ లో సిమెంటు స్తంభాల నిర్మాణం.	21000/-	525/-	..	3/-
4.	పబ్లిమండిలో కవేలి మసీదు నుండి జాలిహనుమాన్ గుడి వరకు సిమెంటు స్తంభాల నిర్మాణం.	13600/-	340/-	3 నెలలు	3/-
5.	జాంబాగ్ లో టోప్ ఖానా మసీదువద్ద లాన్, ఫెంసింగ్ నిర్మాణం.	9580/-	240/-	..	2/-
6.	నల్లకుంటలో ఫీవర్ ఆస్పత్రి నుండి రైల్వే బ్రిడ్జి వరకు టార్ రోడ్ వేయుట.	9240/-	231/-	..	2/-
7.	చిక్కడపల్లి రామ్‌నగర్ లో కమ్యూనిటీహాల్ నిర్మాణం.	8000/-	200/-	..	2/-
8.	పత్తెమైదాన్ ఇండస్ట్రీలవద్ద గ్రంథాలయ నిర్మాణం.	7500/-	188/-	..	2/-
9.	హిమాయత్‌నగర్ ఎల్క్ట్రిక్ సబ్ స్టేషన్ వెనుక సిమెంట్ రోడ్ పూర్తిచేయుట.	6500/-	163/-	..	2/-
10.	బాలాగంజ్ లో ఇంటి నెం. 18-6-302 నుండి 286 వరకు సిమెంటు రోడ్ నిర్మాణం.	5500/-	139/-	..	2/-
11.	దోమల్ గూడ ఎస్. ఆర్. టి. కాలనీలో, హౌసింగ్ బోర్డు స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం-	5000/-	125/-	2 నెలలు	2/-
12.	మలక్ పేట సర్పెంటైన్ పబ్లిక్ లోని పార్కుకు ఇనుప కమ్మల ఏర్పరచి బిగించుట	4960/-	124/-	..	2/-
13.	గౌలిగూడసుందర్ భవన్ లో సిమెంటు ప్యాచస్ వేయుట	3700/-	93/-	..	2/-
14.	లాల్ దర్వాజలో ఏర్పరచిన జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికిట్రాఫిక్ ఐలాండ్ కాలిబాట నిర్మాణం.	3800/-	88/-	..	2/-
15.	మాసాబ్ ట్యాంకులో ఇ.పి. నెం. 540/24 నుండి నయీదీ హౌస్ వరకు మెటల్ రోడ్ వేయుట.	26400/-	660/-	4 నెలలు	3/-
16.	హుమాయూన్ నగర్ లో ఇంటి నెం.10-4-12నుండి 26 వరకు సిమెంట్ రోడ్ అండ్ సైడ్‌డ్రయిన్లనిర్మాణం.	9700/-	243/-	3 నెలలు	2/-
17.	అఫ్జల్ గంజ్ ఉస్మాన్ షాహీలో సి

తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి టెండర్ నోటీస్

ఇంగ్లీషు, బెల్జియం, లేక విదేశీ తయారీలేక ఇండియన్ తయారీ అయినట్టి శుభ్రమైన 99 5శాతంకు తక్కువ లేకుండా, విద్యుదుత్పాదకంగా పరీక్షించబడి. పాఫ్ట్ కోల్డ్ రోల్డ్ 4'×4' సైజు 160 (ఒకవంద అరువది) కాపర్ పీటు ఎఫ్. ఓ. ఆర్. తిరుపతికి సప్లయి చేయుటకు సీల్డు టెండరు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి పి. ఓ. చిత్తూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ కు 15-2-67 సాయంత్రం 4 గంటల వరకు అందునట్లు కోరుచున్నారు. ప్రతి టెండరు వెంట కోరబడిన పైకం రు. 1,000/-మణీయార్డరు. బ్యాంకు డ్రాఫ్టులు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో తిరుమల తిరుపతి దేవస్థానముల కరెంటు అకౌంటులో జమచేసి తలాన్ టెండరువెంట జతపరుచవలెను టెండర్లు తిరుపతిలోని దేవస్థానం పంజూరీ కార్యాలయంలో 15-2-67 పా: 4-15కు తెరువబడును. టెండర్లు కవరులోవుంచి పైన పెద్దక్షరాలలో "కాపర్ షీట్ టెండర్" అని వేర్కొని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, తిరుమల తిరుపతి దేవస్థానములు తిరుపతి పి.ఓ. (చిత్తూరు జిల్లా ఆంధ్రప్రదేశ్) అడ్రసు వ్రాసి పంపవలెను. 15-2-67 సాయంత్రం 4-0 గంటల తర్వాత వచ్చే టెండర్లు పరిస్థితిలోను పరిశీలించక నిరాకరించబడును.

ఏకారణము తెల్పక ఏటెండరయినా లేకఅన్ని టెండర్లు నిరాకరించుటకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి. టి. డి మరియు ట్రస్టీల బోర్డుకు హక్కువున్నందున, వారిదే తుదితీర్పౌను. టెండర్ నిబంధనలు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి. టి. డి. తిరుపతినుండి పొందవచ్చును.

(సం) కె. ఉమాపతి.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి
తేది: 24-1-67

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత నైనా మీ పెట్టి కారణము వల్ల నైనా శాస్త్రీపురుష సంబంధములైన గుప్తరోగములు కల్గినయెడల 45 సంవత్సరముల అనుభవమును, పరిశోధనమును పొందిన జాతీయ ప్రభుత్వ (GOVT. REGD.) గారిని సంప్రదించిన కొత్త యౌవనము పుష్టిని పొందగలరు. మీ పెట్టె సంకోచము అవసరము లేదు. ఔషధములతోపాటు విద్యుత్ యంత్రములతో గూడా చికిత్స జరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును. సంప్రదించు వేళలు: ఉదయం గం: 9 నుండి రాత్రి 9.

మేనేజర్
కుల్దీప్ మెడికల్ హాల్
మొఘల్‌జంజాహి రోడ్
మోజంజాహిమార్కెట్ వద్ద,
హైదరాబాద్
(1947 స్థాపితము)

నేడే చూడండి!

దీపక్ - హైదరాబాద్
2-00, 5-45, 9-30
ప్రభాత్ - ఖమ్మంమెట్టు
అశోక్ - నిజామాబాద్
రోజ్ - కరీంనగర్
లక్ష్మి - రామవరం
నరసింహా - నాగార్జునసాగర్

Printed by K. R. Pattabhiram B.A., for the Proprietors of the Deccan Chronicle Press 36 Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal M.A.B.L. Editor: Gora Sastry.

వేతనాలు 50 శాతం పెంచాలని షాపు గుమాస్తాల విజ్ఞప్తి

సికింద్రాబాద్, జనవరి 30

గత ఆదివారంనాడు ఇక్కడ బూరుగు మహాదేవు హాలులో శ్రీ కంకర్ల వెంటయ్య అధ్యక్షతన సికింద్రాబాద్ గుమాస్తాసంఘం సర్వసభ్య సమావేశం జరిగినది.

గుమాస్తాలచట్టం. నిబంధనలు వెంటనే రూపొందిచి, అమలు పరచాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ ఈ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు.

గుమాస్తాల కనీసవేతనాలు నిర్ణయించడానికై వేజ్ బోర్డు నియమించాలని ఈ సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినది.

నిత్యావసర వస్తువులధరలు విపరీతంగా పెరిగిపోతున్నందున ప్రస్తుత వేతనాలు చాలడంలేదు. గుమాస్తాల వేతనాలలో 50 శాతం పెంచాలని ఈ సమావేశం. షాపు యజమానులకు విజ్ఞప్తి చేసినది.

గుమాస్తాల పని గంటలు, సెలవుల తదితర విషయాలలో చట్టంలోని నియమాలను కఠినంగా అమలుపరచడానికి చర్యలు గైకొనాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసారు,

శ్రీయుతులు యన్. వెంకటేశం జి. నాగేశ్వరరావు. ఎ. విశ్వనాథం. జి. జవార్థన్, మల్లమ్‌కృష్ణ. మరియు విఠల్. శంకరరావు జ్ఞానమోతె. ఈ సమావేశంలో ప్రసంగించారు.

కడపలో ఆటోమేటిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజి ప్రారంభం

(ఆంధ్రభూమి విలేకరి)

కడప, జనవరి 30

స్థానిక టెలిఫోన్ ఎక్స్ఛేంజి కార్యాలయంలో జిల్లాకలెక్టర్ శ్రీ ఆర్.ఎం. శాస్త్రి అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సభలో ఈనెల 24వ తేదీన ఆంధ్ర సర్కిలు పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ ఎ. స్వామివాధవ్ ఆటోమాటిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజికి ప్రారంభోత్సవం జరిపారు.

దేశంలోని టెలిఫోన్ విధానాలను గురించి శ్రీ స్వామివాధవ్ ప్రస్తావిస్తూ, టెలిఫోన్‌లు నిర్వహించే బాధ్యతప్రధానమైనదనీ, ఆటోమాటిక్ పద్ధతి దీనికి సంబంధించిన సమస్యను పరిష్కరిస్తుందని చెప్పారు. అన్ని పెద్ద నగరాలకు, వాణిజ్య కేంద్రాలకు పరస్పరి టెలిఫోన్ సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. టెలిఫోన్‌లకు కావలసిన అన్ని విడిభాగాలు దేశంలోనే ఉత్పత్తి చేయబడుతున్నాయి గనుక టెలిఫోన్ శాఖ సత్వరాభివృద్ధి చెందగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

టెలిఫోన్ ఎక్స్ఛేంజి కార్యాలయాన్ని నెలకొల్పడానికి నగర మధ్య భాగంలో మంచి భవనాన్ని ఏర్పాటు చేయించడానికి ఆయన వాగ్దానం చేశారు.

ప్రారంభంలో తిరుపతి సబ్‌డివిజన్ అధికారి, శ్రీ జయరామారావు నివేదికను సమర్పించారు.

ఇంజనీరింగు సూపర్వైజర్ శ్రీ కె. ధీరేంద్రరావు వందన సమర్పణ చేశారు.

నగరంలో నేడు

సాయంత్రం 6-30గంటలకు రవీంద్ర భారతి లో "కళామందిరా"నికి నటసామ్రాట్ "శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ప్రారంభోత్సవం చేస్తారు. హైదరాబాద్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీ కె. యల్. రెడ్డి అధ్యక్షత వహిస్తారు. ప్రముఖ కవి డాక్టర్ సి. నారాయణరెడ్డి ప్రసంగిస్తారు.

బిల్డింగ్ ప్లాన్స్, ఎస్టిమేట్స్, ల్యాండ్ సర్వే & లెవెల్స్ కొరకు
ఖాదరియా సర్వేయింగ్ & ప్లానింగ్ సెంటర్
23-1-887/11. లవ్-డాల్ స్కూలు ఎదుట, చౌరాస్తావద మొగల్ పుర, హైదరాబాదు AP)
(R4171)

రు. 10/-కే రేడియో
బ్యాటరీ సెల్సుతో పనిచేసే పోకెట్ ట్రాన్సిస్టరు మా అపూర్వమైన స్కీముపై రు. 10/-కి మాత్రమే లభించగలదు. విశాఖపట్నంలో ఏ యార్డ్ యూనిట్ ప్రపంచంలో ఎక్కడయినా ప్రసారమయ్యే సంగీతం, వార్తలు మొదలైనవి వినవచ్చును. మరిన్ని వివరాలకు ప్యాకింగుకు రు. 2-50 అదనం వి.పి.పి కి వ్రాయండి ఆమోదకాని పక్షంలో దరఖాస్తు ఇవ్వబడును
AMERICAN TRADING AGENCY, DURGIANA (R-2) AMRITSAR.

అంతరిక్ష నౌకలో అగ్ని ప్రమాదంపై దర్యాప్తు

కేప్ కెన్నెడీ జనవరి 29 (ఎ.ఎఫ్ పి)

అపోలో అంతరిక్ష నౌక ప్రయోగం రిహార్సల్‌లో రాకెట్‌లో సంభవించిన అగ్నిప్రమాదం కారణాలపై దర్యాప్తు జరపడానికి అమెరికా రోదసీ వ్యవహారాల సంస్థ ఒక కమిషన్‌ను నిన్న నియమించింది. శుక్రవారం రాత్రి సంభవించిన ఈ ప్రమాదంలో ముగ్గురు అంతరిక్ష యాత్రికులు మరణించిన విషయం పాఠకులకు విదితమే.

రోదసి వ్యవహారాల సంస్థ అధ్వర్యంలోని పరిశోధనా కేంద్రం డైరెక్టరు, ఇంజనీరింగ్ నిర్మాణ కార్యకలాపాల కేంద్రం డైరెక్టరు అపోలో అంతరిక్ష నౌక భద్రతా చర్యల శాఖ డైరెక్టరు రోదసి యాత్రికుడు ఒకరు అంతరిక్ష యాత్రల కార్యక్రమాల విభాగం డైరెక్టరు మొత్తం ఐదుగురుసభ్యులతో కమిషన్ నియమించారు.

కామారెడ్డి తాలూకా హరిజనసంఘ ఎన్నికలు

కామారెడ్డి, జనవరి 30

కామారెడ్డి తాలూకా హరిజనసంఘ నూతన కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికైనారు:

అధ్యక్షు ఉపాధ్యక్షులు శ్రీయుతులు యం. పోచయ్య. ముందు నర్సయ్య. చిన్న రాజయ్య. కార్యదర్శి శ్రీ ఎస్. మల్లయ్య. సహాయ కార్యదర్శులు శ్రీ లక్ష్మీనర్సయ్య, శ్రీ పర్వయ్య, కార్యాలయం కార్యదర్శి శ్రీ యం. మల్లేశం, కోశాధ్యక్ష సభ్యులు శ్రీ యుతులు కె. రామయ్య, ఎల్. కాళయ్య రాజయ్య (బలరామ్ కుమారుడు) జి. నర్సయ్య ఎర్ర బాలరాజు చిన్నకంతి నర్సయ్య మరికొంత మంది డైరెక్టర్లు సభ్యులుగా ఎన్నికైనారు. కామారెడ్డి తాలూకా హరిజన సంఘం ఎన్నికల సందర్భంలో జరిగిన సంస్థ సర్వసభ్య సమావేశానికి 115 గ్రామాల శాఖల ప్రతినిధులు హాజరైనారు.

మండల కాంగ్రెస్ నాయకుల రాజీనామా

హైదరాబాద్, జనవరి 30(యు ఎన్.ఐ.

దేశంలో గోవధను నిషేధించాలని కోరుతూ నేటికి 72 దినాలనుండి నిరాహారదీక్ష జరుపుతున్న జగద్గురు శ్రీ పూరీ శంకరాచార్యపట్ల సానుభూతిగా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి నిరసనగా భావనిమండల కాంగ్రెస్ కమిటీ కోశాధికారి శ్రీ డి. వాగభూషణం శ్రీయుతులు కె. పురుషోత్తంరెడ్డి పి. పాండురంగం. పి. సత్యదేవ్; చంచలీ గూడ మండల కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీనందన్ పెర్ షాద్ కాంగ్రెస్ పార్టీనుండి రాజీనామా చేశారు.

బొల్లారంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

సికింద్రాబాద్, జనవరి 30

బొల్లారం మండలి కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యాన నిన్న జరిగిన కార్యకర్తల సమావేశానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ. సుందర్ పాల్ సింగ్ అధ్యక్షతవహించారు. జనరల్ ఎన్నికలలో సికింద్రాబాదు లోక్ సభ స్థానానికి కంటోన్మెంట్ అసెంబ్లీ రిజర్వుస్థానానికి పోటీచేయు కాంగ్రెస్ అభ్యర్థులకు విజయం చేకూర్చడానికై ఈ క్రిందివారితో ఏర్పాటైన ఎన్నికల కమిటీకి కంటోన్మెంట్ బోర్డుఉపాధ్యక్షుడు శ్రీ పి జగన్నాథంక్వీనరుగా నియమితులైనారు

నిన్నటి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి శ్రీయుతులు పి. శేషయ్య హిరాలాల్ హావయ్య. పోచయ్య, రాజయ్య, పీరయ్య తదితర కార్యకర్తలు హాజరై కాంగ్రెస్ అభ్యర్థులకు ఎన్నికలలో విజయం చేకూర్చడానికి గైకొనవలసిన చర్యలగురించి జరిగిన చర్చలలో పాల్గొన్నారు.

సికిందరాబాదు నుండి లోక్ సభకు శ్రీ జాకర్ అలీమిర్జా కంటోన్మెంట్ అసెంబ్లీ రిజర్వుస్థానానికి శ్రీ పి. రామారావుపార్టీ అభ్యర్థులుగాపోటీచేస్తున్నారు

బొమ్మదేవ్‌పల్లి నవయువక సంఘం

బొమ్మదేవ్‌పల్లి, జనవరి 30

బొమ్మదేవ్‌పల్లి నవయువక సంఘం కార్యవర్గానికి ఈ దిగువవారు ఎన్నికైనారు. అధ్యక్షు ఉపాధ్యక్షులు శ్రీ ఎ. కిషన్ శ్రీ కిషన్ గౌడ్. కార్యదర్శి శ్రీ బి. కిషన్‌రావు సాంస్కృతిక శాఖ కార్యదర్శి, సహాయ కార్యదర్శి శ్రీ డి. వెంకయ్య. ఆటల విభాగం కార్యదర్శి శ్రీ యం. వెంకటరెడ్డి.

ఆకాశవాణి

బుధవారం
1-2-1967

హైదరాబాద్-ఎ

405 4 మీ(740 కిలోసై)

ఉ: 6-00 వందేమాతరం. మంగళధ్వని కార్యక్రమవివరణ 6-10 భక్తి రంజని: 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 వాద్య గోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 మందా బలరామశర్మ; వేణువు 7-45 శాస్త్రీయ సంగీత్ ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ధనంజయా పూజారి: సితార్ 9-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మ: 11-45 ఉన్నత పాఠశాలకు (ఉర్దూ) 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి 8లే) 1-00 మహిళా సమాజం 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రపథి సే 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, 2-10 ఉర్దూలో వార్తలు 2-20 కన్నడ పాటలు 2-30 ప్రసార సమాప్తి.

సా: 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలితసంగీతం 5-50 పద్యపఠనం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు(ఉర్దూ) (హైదరాబాద్ కడపలు మాత్రమే) 6-25 ముఖ్య ప్రకటనలు. విరామ సంగీతం 6-30 వ వసాహిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-30 భారత దర్శనం 7--35 చిత్రసీమ 7-45 శాలచక్రం జరుగుతున్న సంఘటనలు 8-55విరామ సంగీతం 8-00 నాటిక (విజయవాడ నుండి 8లే) 8-30 చిత్రసీమ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-45 ఎమ్. ఎస్. పెన్సే ఉర్దూలో కార్యక్రమము 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40 వాతావరణ సూచన. జనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప
338.3 మీ (900 కిలోసై)
సా: 5-30 నుండి రా: 10-40 వరకు

విశాఖపట్నం
322.6 మీ (930 కిలోసై)
సా: 5-30 నుండి రా: 10-40 వరకు

89.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)
ఉ: 6-00 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.
62.50 మీ (4800 కిలోసై)
8-00 హైదరాబాద్ ఎవలె 9-00 వాతావరణ సూచన. ప్రసారసమాప్తి

42.02 మీ (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)
మ: 11-45 నేతి శ్రీరామశర్మ 12-05ప్రసార సమాప్తి.

12-30 హైదరాబాద్ ఎవలె 2-10 నేతి శ్రీరామశర్మ2-20 హైదరాబాద్ ఎ వలె 2-50 ప్రసార సమాప్తి.

62.50 మీ (4800 కిలోసై)
సా: 5-30 హైదరాబాద్ ఎ వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వలె 9-20 విరామ సంగీతం 9-30 హైదరాబాద్ ఎ వలె 9-45 త్యాగరాజ ఆరాధనోత్సవము 10-30 హైదరాబాద్ ఎ వలె 10-40 వాతావరణసూచన. జనగణమన. ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)
ఉ: 6-00 వందేమాతరం, శుభోదయం.ప్రసారవిశేషాలు6-10భక్తిరంజని (హైదరాబాదు నుండి 8లే) 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50బజారు రదలు 6-55 విరామసంగీతం 7-00తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ వలె 7-45 హిందీ పాఠము 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాద్ వలె 9-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 మహిళాసమాజం(హైదరాబాద్ నుండి 8లే) 1-30ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సా: 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం. పద్యపఠనం (హైదరాబాద్ నుండి 8లే) 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 వాద్య బృందము 6-15 ప్రాంతీయవార్తలు 6-25ముఖ్య ప్రకటనలు. విరామ సంగీతం 6-30 వంట సీమలు 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాదు ఎ వలె 7-30 వార్తాచిత్ర సమీక్ష వై. రామచంద్రారావు 7-40 ఈవెల పాట7-45 లలిత సంగీతం 8-00 వంటింట్లో దొంగ నాటిక 8-30 చిత్రతరంగిణి. ఫిల్మ్ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-20 విరామసంగీతం 9-30 ఢిల్లీనుండి 8లే త్యాగరాజ ఆరాధనోత్సవము (తిరుచ్చినుండి8లే) 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన. ప్రసార సమాప్తి.

నాలుగైదు రాష్ట్రాలలో ప్రభుత్వ స్థాపనకు ప్రతిపక్షాల తీవ్రయత్నం

న్యూఢిల్లీ, జనవరి 28 (పి. టి. ఐ)

గత మూడు జనరల్ ఎన్నికలలో వలె ఈపర్యాయంకూడా భారతీయులు పెక్కుమంది వచ్చే ఐదు సంవత్సరాల కాలంలో దేశప్రజలకు శాసన నిర్మాణ కార్యకలాపాలలో పాల్గొనడానికి తమ హక్కును పణంగా ఒడ్డుతున్నారు.

లోక్ సభ, వివిధ రాష్ట్ర అసెంబ్లీలకు వచ్చేవెల జరిగే ఎన్నికలలో మొత్తం 18 800 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రానికిచెందిన అర్థస్థానాలతోసహాలోక్ సభలోని 520 స్థానాలలో ఐదు స్థానాలను పోటీ లేకుండా గెలుచుకోవడం జరిగింది. మూడుస్థానాలలోఉప ఎన్నికలు జరుగుతాయి

వివిధరాష్ట్ర అసెంబ్లీలలోని మొత్తం 3.427స్థానాలలో 32స్థానాలలో పోటీ లేకుండా ప్రతినిధులు ఎన్నికైనారు.

అస్సాం రాష్ట్రంలో మారుమూల ప్రాంతంలో ఉన్న మిజ్ కొండల జిల్లాలోని ఒక నియోజకవర్గంలో ఎన్నికలలో పోటీకి అభ్యర్థులు ముందుకు రానందున అక్కడి ఎన్నికలను వాయిదావేసారు.

పోటీ లేకుండా గెలిచిన స్థానాలు అన్నీ కాంగ్రెస్ కే లభించాయి. లోక్ సభకు జమ్మూ-కాశ్మీర్ నుండి ఇద్దరు ఆంధ్రప్రదేశ్. అస్సాముల నుండి ఒక్కొక్క సభ్యుడు పోటీలేకుండా ఎన్నికైనారు లోక్ సభలోని నాగాలాండ్, ఏకైక స్థానానికి కూడా పోటీలేకుండా ఎన్నిక జరిగింది. నాగాలాండ్‌లో అధికార పక్షమైన నాగాలాండ్ నేషనల్ కాన్ఫరెన్స్ అభ్యర్థి పోటీలేకుండా లోక్ సభకు ఎన్నికైనారు నాగాలాండ్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెసుకు అనుబంధ సంస్థ.

రాష్ట్రఅసెంబ్లీ ఎన్నికలలో జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీలోని మొత్తం 75 స్థానాలలో 22 స్థానాలలో పోటీ లేకుండా ఎన్నికైనారు. అస్సామ్‌లో ఐదు స్థానాలకు ఆంధ్రప్రదేశ్, మైసూరులలో తెరి రెండు స్థానాలకు. మహారాష్ట్రలో ఒక స్థానానికి పోటీ లేకుండా అసెంబ్లీ సభ్యులు ఎన్నికైనారు. అస్సామ్‌లో పోటీ లేకుండా గెలుచుకున్న ఐదు అసెంబ్లీ స్థానాలలో ఒకే అభ్యర్థి రెండు నియోజక వర్గాల నుండి ఎన్నికైనందున, ఒక నియోజక వర్గంలో ఉపఎన్నిక జరపవలసి ఉంటుంది.

ఎన్నికల ప్రాథమిక సన్నాహాలు నామినేషన్ల దాఖలు. పరిశీలన, ఉపసంహరణ ఘట్టాలు పూర్తి కావడంతో లోక్ సభ, 16 రాష్ట్ర అసెంబ్లీలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల అసెంబ్లీలకు జరుగనున్న ఎన్నికలతాజా దృశ్యం ఈ క్రింది విధంగా ఉన్నది.

512 లోక్ సభ నియోజక వర్గాలలో ఒక్కటితప్ప, తక్కిన అన్ని స్థానాలకు కాంగ్రెసు పోటీ చేస్తున్నది. 3.394 రాష్ట్ర అసెంబ్లీ నియోజక వర్గాలలో 8 స్థానాలుతప్ప, తక్కిన అన్ని నియోజకవర్గాలలోను అధికారపక్ష అభ్యర్థులు పోటీచేస్తున్నారు. రాజస్థాన్‌లోని బికనీర్ పార్లమెంటరీ నియోజక వర్గంలో కాంగ్రెసు పోటీచేయడంలేదు. ఈస్థానానికి పోటీచేస్తున్న వారిలో బికనీర్ మహారాజా ఒకరు.

అసెంబ్లీ నియోజకవర్గాలలో పంజాబ్, రాజస్థాన్ ఉత్తర ప్రదేశ్ అస్సామ్ రాష్ట్రాలలో రెండే సీట్లకు కాంగ్రెస్ పోటీ చేయడంలేదు.

ఎన్నికలలో పోటీచేస్తున్న అభ్యర్థులను పార్టీలవారీగా విభజించి చూసినప్పుడు, కాంగ్రెస్ తర్వాత ద్వితీయ స్థానాన్ని జనసంఘం ఆక్రమిస్తున్నది. ఈ పార్టీ అభ్యర్థుల సంఖ్య 1819 243 లోక్ సభ నియోజకవర్గాలలోను. 1 576 అసెంబ్లీ నియోజక వర్గాలలోను జనసంఘ అభ్యర్థులు పోటీచేస్తున్నారు.

జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రం మినహా, 2316 మంది అభ్యర్థులు లోక్ సభకు పోటీచేస్తున్నారు పోటీచేస్తున్న ప్రధాన పార్టీలు: కాంగ్రెసు, జనసంఘం, స్వతంత్రపార్టీ, ఎస్.ఎస్.పి పి.ఎస్.పి, కమ్యూనిస్టు పార్టీలు ఈ పార్టీల అభ్యర్థుల సంఖ్య 1,387. తక్కిన 929 మంది అభ్యర్థులు స్థానిక పార్టీలకు చెందిన వారు లేదా ఇండిపెండెంట్లు.

ఇక, రాష్ట్ర అసెంబ్లీలకు పోటీ చేస్తున్న అభ్యర్థుల మొత్తం సంఖ్య 15.870. ఇందులో ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు 8.943 మందిపోగా 6 927 మంది స్థానికపార్టీల అభ్యర్థులు. లేదా ఇండిపెండెంటు అభ్యర్థులు ఉన్నారు.

లోక్ సభలో మెజారిటీ స్థానాలు గెలుచుకొని, ఇతర పార్టీల సహకారం అర్థించకుండా స్వయంగా ప్రభుత్వం స్థాపించాలని కాంగ్రెసు విశామరోపార్టీ కాంక్షిస్తున్నట్టులేదు. లోక్ సభ మొత్తం స్థానాలలో అధమపక్షం సగానికైనా పోటీ చేస్తున్న పార్టీ మరొకటి లేకపోవడమే ఇందుకుకారణం కాంగ్రెసుతర్వాత లోక్ సభకు ఎక్కువ స్థానాలలో పోటీ చేస్తున్నది. జన సంఘం ఈ పార్టీ అభ్యర్థులు 248 పార్లమెంటరీ స్థానాలకు పోటీచేస్తున్నారు. తత్పశ్చాత్ 170మంది అభ్యర్థులు స్వతంత్రపార్టీ తరపున.120 మంది అభ్యర్థులు ఎస్. ఎస్. పి. తరపున 108 మంది పి. యస్. పి. తరతరపున పోటీ చేస్తున్నారు.

అందువల్ల, ఈ పార్టీలు చెప్పుకోదగినన్ని స్థానాలు గెలుచుకొని, మిశ్రమ ప్రభుత్వాన్ని స్థాపించడం కన్న ఎక్కువ ఆశించలేవు.

అయితే ఇందుకు భిన్నంగా కొన్ని రాష్ట్రాలలో. ప్రత్యామ్నాయ ప్రభుత్వ స్థాపనకు కొన్ని పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయి. ఉదాహరణకు ఉత్తర ప్రదేశ్ లో మెజారటీ పార్టీగా రావాలని జనసంఘం కృషి చేస్తున్నది. మొత్తం 425 స్థానాలు ఉన్న అసెంబ్లీకి 399 మంది జనసంఘం అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. బీహార్ లో మొత్తం 318 అసెంబ్లీ స్థానాలలో 263 స్థానాలకు. మధ్యప్రదేశ్ లో 296 మొత్తం స్థానాలలో 265 స్థానాలకు. హర్యానాలో మొత్తం 81 స్థానాలలో 48 స్థానాలకు జనసంఘం పోటీ పెట్టింది.

ఇక స్వతంత్రపార్టీ. గుజరాత్ అసెంబ్లీలోని మొత్తం 168 స్థానాలలో 145 స్థానాలకు పోటీచేస్తున్నది. రాజస్థాన్‌లో మొత్తం 184 అసెంబ్లీస్థానాలలో 107 స్థానాలకు. ఒరిస్సాలో మొత్తం 140 అసెంబ్లీ స్థానాలలో 101 స్థానాలకుస్వతంత్రపార్టీ పోటీ పెట్టింది.

ఉత్తరప్రదేశ్ లో 209 స్థానాలకు. బీహార్ లో 133 స్థానాలకూ పోటీ చేస్తున్న స్వతంత్రపార్టీ ఆ రెండురాష్ట్ర అసెంబ్లీలలో తనబలం పెంచుకొనడానికి యత్నిస్తున్నది.

సంయుక్త సోషలిస్టు పార్టీ ఉత్తర ప్రదేశ్. బీహార్ రాష్ట్రాలలో అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి అవసరమైనంతమంది అభ్యర్థులను పోటీ పెట్టింది, ఉత్తరప్రదేశ్ లో 256అసెంబ్లీ స్థానాలకు బీహారులో 201 అసెంబ్లీ స్థానాలకూఎస్.ఎస్.పి. అభ్యర్థులుపోటీ చేస్తున్నారు.

ప్రజాసోషలిస్టు పార్టీ ప్రభుత్వ స్థాపనకు తగినంతమందిని పోటీపెట్టినది. ఒక్క బీహార్ లోనే 183 అసెంబ్లీ స్థానాలకు ఈ పార్టీ పోటీ చేస్తున్నది. ఇతర రాష్ట్రాలలో. కొన్ని స్థానాలకుమాత్రమే పి.ఎస్.పి అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

ఉత్తరాది రాష్ట్రాలలో ఎస్.ఎస్.పి; మితవాద పక్షాలైన జనసంఘం, స్వతంత్రపార్టీలు తమశక్తిని కేంద్రీకరించి ఎన్నికల సమరంలోకి దిగాయి. ముఖ్యంగా యు. పి; బీహార్, మధ్యప్రదేశ్ ఈమూడు రాష్ట్రాలలో ఎస్. ఎస్.పి; జనసంఘంనుండి తీవ్రప్రతిఘటన ఏర్పడుతున్నది. దేశం మొత్తంమీద వివిధ రాష్ట్రాలలో 1.576 మంది జనసంఘం అభ్యర్థులు పోటీ చేస్తుండగా, పైన పేర్కొన్న మూడు రాష్ట్రాలలోనే 927 మంది ఉన్నారు. అదే విధముగా, దేశంమొత్తంమీద పోటీచేస్తున్న 734 ఎస్.ఎస్.పి. అభ్యర్థులలో 571 మంది ఈమూడు రాష్ట్రాలలోఉన్నారు.

జనసంఘం, మహారాష్ట్రలో కూడా మెజారిటీ సాధనకు యత్నిస్తున్నది. మొత్తం 270 అసెంబ్లీ స్థానాలలో 165 స్థానాలకు జనసంఘం పోటీ పెట్టింది.

స్వతంత్రపార్టీ దృష్టిఅంతా, యు.పి గుజరాత్, బీహార్, రాజస్థాన్, ఒరిస్సా రాష్ట్రాలపై కేంద్రీకృతమై ఉన్నది. దేశం మొత్తంమీద ఈ పార్టీ అభ్యర్థులు 968 మంది పోటీచేస్తుండగా, పైబడు రాష్ట్రాలలో 695 మంది ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 89 అసెంబ్లీ స్థానాలకు ఈ పార్టీ పోటీపెట్టింది. అయితే పార్టీ జన్మస్థానమైన మహారాష్ట్రలో 39 స్థానాలకుమాత్రమే పోటీచేస్తున్నది

స్థానిక పార్టీలు

ఇక. ఆయారాష్ట్రాలకు పరిమితమై ఉన్న స్థానిక పార్టీలలో అకాలీ దళంలోని ప్రత్యర్థి వర్గాలు పోటీ చేస్తున్నాయి. సంత్ ఫతేసింగ్ వర్గం ఎనిమిది లోక్ సభ స్థానాలకు 59 అసెంబ్లీ స్థానాలకు పోటీ పెట్టగా. మాస్టర్ తారాసింగ్ వర్గం ఏడు పార్లమెంటరీ స్థానాలకు 61 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తున్నది.

దక్షిణాది రాష్ట్రాలలో. డి. ఎం. కె. మద్రాసు రాష్ట్రంలో 35 లోక్ సభ స్థానాలకు పోటీపెట్టింది. డి ఎం కె. సహకారంతో. అరసుగజగం మొత్తం 234 అసెంబ్లీస్థానాలలో 173 స్థానాలకు పోటీచేస్తున్నది.

మైసూరు రాష్ట్రంలో కూడా మూడు అసెంబ్లీస్థానాలకు డి. ఎం. కె. పోటీచేస్తున్నది

కాంగ్రెసు నుండి నిష్క్రమించిన తిరుగుబాటు కాంగ్రెస్ వాదులు కొత్తగా ఏర్పాటు చేసిన పార్టీలు తమతమ రాష్ట్రాలలో ఎక్కువ మంది అభ్యర్థులను పోటీ పెట్టాయి. కేరళలో కేరళ (తిరుగుబాటు) కాంగ్రెస్ 61 మంది అభ్యర్థులను పోటీ పెట్టింది మైసూరులో జనతా పక్షం 42 మంది అభ్యర్థులను. ఒరిస్సాలో జన కాంగ్రెస్ 49 మంది అభ్యర్థులను పశ్చిమ బెంగాల్ లో బంగ్లా కాంగ్ర